## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి !

- ❖ శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.
- ❖ సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే). M.O. ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.
- ❖ M.O. ఫారంలో దిగువ For Communication భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.
- ❖ చందా కాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొంటే మంచిది.
- ❖ అడ్రసు మార్పును ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి.
- ❖ చందా వివరములు తెలుపని యెడల సొమ్మును విరాళముగా జమ చేయబడును.

**కార్యదర్శి, శాంతి ఆశ్రమం (PO)**
వయా శంఖవరం-533 446, తూ॥గో॥ జిల్లా.


**మాతృ ఆశ్రమం :**

1. శాంతి ఆశ్రమము
తోటపల్లి కొండలు, పిన్ : 533446
వయా శంఖవరం, తూ॥గో॥ జిల్లా
ఫోన్ : 7382009962

**2. విశాఖ శాఖ : శాంతి ఆశ్రమము**
లాసన్స్‌బే, పెదవాల్తేరు - 530 017
విశాఖపట్నం, ఫోన్ : 0891-2538689

**3. విశ్వశాంతి క్షేత్రం,**
కైలాసగిరి,
విశాఖపట్నం

**4. కోటగిరి శాఖ :**
పీస్ సెంటర్,
డార్‌మోనా రోడ్, కోటగిరి-643217
నీలగిరి జిల్లా, తమిళనాడు
ఫోన్ : 04266-271945

**5. కాకినాడ శాఖ :**
శాంతి ఆశ్రమము, అశోక్ నగర్,
కాకినాడ-533 004, తూ॥గో॥ జిల్లా.

**6. పిఠాపురం శాఖ :**
స్టువర్టుపేట,
పిఠాపురం - 533 450.




# ఓం
# శాంతి


**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**గౌరవ సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

**సంపుటి : 96** **ఏప్రిల్ - 2017** **సంచిక : 1**


## విషయసూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన - లక్ష్మీ నృసింహ స్తోత్రము (జగద్గురు శంకరాచార్య) | 02 |
| 2. | ధ్యానము - భాగవతము (సప్తమ స్కంధము) | 02 |
| 3. | ధ్యానము - స్వామి ఓంకార్, అనువాదం - స్వామి తత్త్వవిదానంద | 03 |
| 4. | సాధనగా భక్తి - స్వామి స్మరణానందగిరి | 05 |
| 5. | ధ్యానం ఎలా చేయాలి - పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానందగిరి | 08 |
| 6. | భక్తికి పరాకాష్ట - స్వామిని శీలానంద | 10 |
| 7. | విశ్వశాంతి - స్వామిని నిర్విశేషానందగిరి | 11 |
| 8. | పరోపకార్థం - ఇదం శరీరం - బ్రహ్మచారి హరిహర సుబ్రహ్మణ్యం | 13 |
| 9. | ఆదర్శ భారతీయ మహిళ - సీత - స్వామి వివేకానంద | 21 |
| 10. | ఆరోగ్యము మహాభాగ్యం - బుద్ధఘోష్ | 23 |
| 11. | భగవత్ సాన్నిధ్యము - స్వామి హరిహరానంద భారతి | 24 |
| 12. | ఫారం - 4 | 27 |
| 13. | వసంత నవరాత్రులు | 28 |
| 14. | వార్తలు - విరాళాలు | 29 |



☛ ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి - రచయితలే బాధ్యులు కాని, సంపాదకులు కారు. **- ఎడిటర్**



*జీవిత సభ్యత్వం (12 సం॥) : రూ. 1000/-* *సాలుసరి చందా : రూ. 100/-*

# ప్రార్థన

## శ్రీ లక్ష్మీ నృసింహ స్తోత్రము

**- జగద్గురు శంకరాచార్య**

శ్లో॥ సంసారజాల పతితస్య జగన్నివాస
సర్వేంద్రియార్థ బడిశాగ్ర ఝుషోపమస్య
ప్రోత్కంపిత ప్రచురతాలుక మస్తకస్య
లక్ష్మీనృసింహ ! మమదేహి కరావలంబం ॥

**తాత్పర్యం :-** హే ! జగన్నివాసా ! సంసారమనెడి వలలో పడియున్నవాడను, గాలమునకు చిక్కిన చేపవలె, ఇంద్రియ విషయములందు చిక్కియున్నాను. నా అవయవములు శిధిలము లగుచున్నవి. నా తల తిరుగుచున్నది. ఓ లక్ష్మీనృసింహదేవా ! నాకు చేయూత నొసంగుము.

# ధ్యానము

**- భాగవతం 7 స్కం.**

శ్లో॥ త్వం వాయురగ్నిరవ నిర్వియదంబుమాత్రాః
ప్రాణేంద్రియాణి హృదయం చిదనుగ్రహశ్చ ।
సర్వం త్వమేవ సగుణో విగుణశ్చ భూమాన్
నాన్యత్త్వ దస్త్యపి మనోవచసా నిరుక్తమ్ ॥

**తాత్పర్యం :-** దేశకాలములకు అతీతమైన వాడా ! నేల - నీరు - నిప్పు - గాలి - ఆకాశము అనే పంచభూతములు, శబ్ద స్పర్శ రూప రస గంధములనే సూక్ష్మభూతములు, ప్రాణా పానాదులు, ఇంద్రియములు, మనస్సు, చిత్తము, ఇంద్రియములను అనుగ్రహించే సూర్యాది దేవతలు, స్థూలము, సూక్ష్మము అనే ఈ సర్వము నీవే. సగుణుడవు నీవే. నిర్గుణుడవు కూడ నీవే. మనస్సుచే ఊహించబడేది, వాక్కుచే నిర్దేశించబడేది ఏదైననూ నీకంటే భిన్నముగా ఏదీ లేదు.



# ధ్యానము

**ఆంగ్లమూలం : స్వామి ఓంకార్** **అనువాదం : స్వామి తత్త్వవిదానంద**

నా మదిలో ధ్యానమునకు చెందిన కొన్ని భావాలు, కాలము యొక్క పరిధికి లోబడనివి, కదలాడుతున్నాయి. మానవాళిపై సహజ ప్రేమతో నిండిన నా అంతర జీవనము ఆ భావాలకు అక్షర రూపాన్ని ఇమ్మని నన్ను ప్రేరేపించినది. అది అర్ధరాత్రి వేళ. కాని నాకున్న ఒకే తోడు, నా కలం, నా చేతికి ఒదిగి మదిగి ఉండే నా కలం, నా భావాలను లిపిబద్ధం చేయడానికి సంసిద్ధమైనది. నా భావాలు జనుల క్షేమము కొరకు ఉద్దేశించబడినవి. జనులు అంటే సోదరసోదరీమణుల రూపంలో ఉండే ఆత్మస్వరూపులే. వారు దగ్గరగా ఉన్నా, దూరంగా ఉన్నా, ఏదో ఒకనాడు ఈ భావాలను వారు చదివే అవకాశం ఉంది. మంచిది; ఇవిగో ఆ భావాలు ఇవియే; చాలా సరళంగా, సంక్షిప్తంగా, వీలైనంత మేరకు అలతి పదాలతో కూర్చబడి ఉన్నాయి.

అధిచేతన (Super Consciousness) యొక్క పరిధిలోనికి పలాయనము చేయుట (ప్రవేశించుట)యే ధ్యానము అని వర్ణించుట సబబుగానే ఉంటుంది. మనస్సు విలీనమయ్యే ఆ చేతనయందు అనుభవము ఇంద్రియములను హద్దులను దాటివేస్తుంది. ఆత్మ యొక్క వివరములను గూర్చిన సరియైన వివేకజ్ఞానము ఆత్మయొక్క సర్వాతిసయి శక్తుల సాహాయ్యము లేకుండా సంభవము కాదు. పరిచ్ఛిన్నములైనవి (ఇంద్రియములు, మనస్సు) తమంత తాముగా అపరిచ్ఛిన్న (అనంత) తత్త్వమును పట్టుకొనుట (విషయముగా చేయుట) అసంభవము. కాని సరియైన విధముగా దరి జేర్చి దశను దిశను సమకూర్చినచో, ఆ పరిచ్ఛిన్న శక్తులు కూడ యోగ్యమైన పరిస్థితుల యందు అనంతము వైపు అభిముఖములై అనంత తత్త్వమునందు విలీనమైనప్పుడు, ఆ పరిచ్ఛిన్నము కూడా ఆధ్యాత్మిక శక్తులకు వశమై పరివర్తన చెందుట సంభవమగును. ఇట్టి క్షణములు మనకు ఆ అనంతము యొక్క పొడ (సూచన, చూచాయగా తెలియుట)ను కలిగించుట సంభవమే. నిరంతరముగా సరియైన సంస్కారములతో పరిపుష్టము చేయబడిన పరిచ్ఛిన్నము కూడా మానవుని అనంతము వైపు నడిపించగల్గుతుంది.

పదార్థము మరియు చైతన్యము, కాలము మరియు అనంతత్వము, దేశము మరియు శూన్యత అనేవి ఒకే సత్యతత్త్వమునకు విభిన్న పరిస్థితులయందలి ద్వంద్వాత్మకమైన పేర్లు మాత్రమే. తెల్లని సూర్యకాంతియే విశ్లేషణ జెంది అనేకములైన రంగులుగా ప్రకటమైనట్లుగా, ఆత్మయే అనేకముగా ప్రకటమై కనబడుతోంది. ప్రాణికోటి ఆ చైతన్యము యొక్క జాగ్రదవస్థ కాగా, నిద్రిస్తున్న చైతన్యమే పదార్థము. కాలము మరియు అనంతత్వము కూడ అటులనే. ఒకటి (కాలము) రెండవదానిని (అనంతత్త్వమును) సాగదీయుటయే. రెండవదానిని

రకరక ములుగా ప్రదర్శించుటే, లేదా రెండవదాని క్రమవికారరూపమైన వికాసమే. ఒకటి (అనంత తత్త్వము) పూర్ణము కాగా, రెండవది (కాలము ఇత్యాది) దాని అవయవము లేక అంశ. కాబట్టి, (ఆ అనంతత్త్వమునకు) ఈవలి వైపున ఉన్న మనము, ధ్యానమునకు చెందిన ఆలోచనలను ప్రకృతి యొక్క ఉపాధి ద్వారా మొదలుపెట్టాలి. మొదలు పెడదాము. మనము ముందకు సాగుతూ, ఆ చైతన్యము యొక్క, ఆ అనంతము యొక్క, ప్రకాశము మరియు శక్తి యొక్క ప్రభావము మన ఆలోచనలపై ఉండేలా జాగ్రత్తపడుతూ ముందకు సాగాలి. సత్యము యొక్క ఊపిరి మనల్ని ముందుకు నడిపించిననాడు మనము సత్యము నందు ప్రతిష్ఠితులమ వుతాము. మనము అనంత–అద్వయ–పరమాత్మయందు ఉన్నామనియు, వాస్తవములో అనంత పరమాత్మయే మన స్వరూపమనియు మనకు తెలుస్తుంది.

ముమ్ముందుగా మనం ధ్యానాన్ని సత్యముతో ఆరంభించాలే గాని, అసత్యముతో ఆరంభించరాదు. సరే, సత్యము ఏది? ఈ ప్రశ్నను మానవుడు సర్వదా లేవనెత్తుతూనే ఉన్నాడు. ఏకత్వము మాత్రమే సత్యము. ద్వైతము (నానాత్వము) అసత్యము మరియు అజ్ఞానము. మీరు అజ్ఞానముతో ఆరంభిస్తే, అజ్ఞానమునందే ముగిస్తారు. అది మిమ్ములను అంతకంటె ముందుకు కొనిపోలేదు, కొనిపోదు. కాబట్టి మీరు మీ ధ్యానాన్ని ఏకత్వము అనే సత్యముతో ఆరంభిస్తే, మీరు దానిని ఏకత్వము యొక్క సత్యముతోనే ముగిస్తారు. సత్యవస్తువు ఎన్నటికీ మారేది కాదు, అవికారి, కాని వికాసోన్ముఖము. అది సర్వదా కొంగ్రొత్తగా ప్రకటమౌతూ, సర్వదా ఉదయిస్తూ ఉంటుంది. అది మిమ్ము హద్దులు లేని సౌందర్యము మరియు వినూత్న త్వముతో నిండిన దారులగుండా ముందుకు కొనిపోతుంది. ఇంకో మాటలో చెప్పాలంటే, సత్యముపై సత్యము, దానిపై సత్యము ఈ విధంగా సత్యము యొక్క పై పై స్థాయిలలోనికి కొనిపోతుంది. ఈ విధముగా సత్యమార్గము మిమ్ము కొత్త కొత్త ఉన్నతోన్నతమైన సామ్రాజ్యాల లోకి తీసుకుపోతుంది. దీనికి విరుద్ధముగా, అసత్యముతో మొదలిడినప్పుడు, మీరు ఎన్నటికైననూ ఉన్నతిని, వికాసమును పొందలేరు. ఎందుకంటే, వ్యక్తులకు మరియు దేశములకు అసత్యము మరియు అజ్ఞానము వాటి వెంబడి వేర్పాటుదనమును, తిరోగమనమును మాత్రమే కలిగించ గల్గుతాయి, కలిగిస్తాయి. అది సత్య–అసత్యముల సిద్ధాంతము. నీ దృష్టి ఏకాగ్రము, లక్ష్యశుద్ధి గలది కావాలి. నీ దృష్టిని ఒకదానిపైన నిలుపుము. ద్వైధీభావమును వీడుము. రెండింటిపైకి ప్రసరించే దృష్టి దోషముతో కూడిన దృష్టి. అట్టివారికి ఒకే ఒక వస్తువు సర్వదా రెండుగా కనబడుతుంది. ఇట్టి దోషములను జనులు చికిత్సతో సరి చేసుకోవాలి. నీ చూపు లేక దృష్టి ఏకాగ్రముగా ఉండాలి. అప్పుడు నీకు దేహము అంతా, లేదా దేహావయవములు, ఒక వెలుగుతో తొణికిసలాడుతూ ఉంటాయి. ఆ పైన నీ దృష్టిని ఏదైననూ ఆటంకపరచలేదు, భ్రమను కలిగించలేదు, ద్వైధీభావమును కలిగించలేదు. నీ యందు ద్వైతము యొక్క చీకటి, లేదా నీడ, ఉండనే ఉండదు.

*(సశేషం...)*



# సాధనగా భక్తి

**- పూజ్యశ్రీ స్వామి స్మరణానందగిరి**
యోగదా సత్సంగ సొసైటీ, రాంచీ

***(శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ధి ముగింపు ఉత్సవాల సందర్భంగా తేది 19.01.2017న ఇచ్చిన దివ్య సందేశ సారాంశము)***

ఈ సంవత్సరం శ్రీ ఓంకారస్వామిజీ స్థాపించిన శాంతి ఆశ్రమం, శ్రీ యోగానంద స్థాపించిన యోగదా ఆశ్రమం శతాబ్ధి ఉత్సవాలు జరుపుకొంటున్నాయి. శ్రీ ఓంకారస్వామిజీ శ్రీ యోగానంద ఇరువురూ సన్నిహితులు. 1920లో వారు అమెరికాలో కలుసుకొన్నప్పుడు ఒకే గదిలో ఉన్నామని, శ్రీ ఓంకారస్వామిజీ తన ఆత్మకథలో వ్రాశారు. ఈ ఇద్దరు సిద్ధ పురుషులు స్థాపించిన ఈ రెండు ఆశ్రమాలు వందేళ్ళ పండుగ చేసుకోవడం యాధృచ్ఛికమా లేక భగవత్సంకల్పమా? ఇక్కడకు వచ్చి శాంతిని, ఏకాంతాన్ని అనుభవించడం నాకెంతో ఆనందదాయకంగా ఉంది. కృష్ణ భగవానుడు గీతోపదేశంలో "పరిత్రాణాయ సాధునాం వినాశయచ దుష్కృతాం" అని పలికినట్లు హిరణ్యకశిపుడు, రావణాసురుడు వంటి రాక్షసులు సజ్జనులను బాధిస్తున్నప్పుడు భగవంతుడు అవతరించి వారిని సంహరించాడని అందరికీ తెలుసు. భగవంతుడు మనలో ఉన్న అరిషడ్వర్గాలను తొలగించడానికి వస్తాడు. అటువంటి భగవత్స్వరూపులే రామకృష్ణ పరమహంస, శివానంద, యోగానంద, ఓంకారస్వామిజీ. వీరంతా అవతార పురుషులే. మనలో ఉన్న చెడ్డగుణాలను తొలగించి, మంచిగుణాలను పెంపొందిస్తారు. సోమరితనం కూడా చెడ్డఅలవాటే. ఓంకార్‌జీ మనకు ఆధ్యాత్మికంగా సహాయపడటానికి వచ్చిన అవతార పురుషుడు. శ్రీరాములవారు అవతరించినప్పుడు తన ధర్మాన్ని నిర్వర్తించడానికి తనతో పాటు కొందరినీ తీసుకువచ్చారు. హనుమంతుడు, విభీషణుడు, శబరి మున్నగువారు. స్వామి ఓంకార్ కూడా తనతో కొందర్ని తీసుకువచ్చారు. జ్ఞానేశ్వరి మాతాజీని తీసుకువచ్చారు. తన జీవితమంతా ఆమె త్యాగం చేసారు. హనుమంతుడిలా ఆమె స్వామి ఓంకార్‌కు సేవ చేశారు.

'దైవం మానవ రూపేణా' వచ్చి మానవాళికి దయ, ప్రేమ, శాంతి కలుగజేస్తాడు. స్వామి ఓంకార్‌జీ స్థాపించిన శ్రీ శాంతి ఆశ్రమం ఆయన విశ్వాసాలను ప్రతిబింబిస్తుంది. ఎమర్సెన్ మహాశయుడు అన్నట్లు ఏ మంచి సంస్థ అయినా ఒక వ్యక్తి ఛాయ. ఆ సంస్థ ఆయన నీడలాంటిది. ఆ వ్యక్తి గుణాలే ప్రతిబింబిస్తాయి. ఓంకార్ గుణాలు – శాంతి, నిష్ట, పట్టుదల. మనం ఈ ఆశ్రమానికి ఎలా కృతజ్ఞతలు చెప్పగలమంటే మనం ఆయన గుణాల్ని

అలవరుచుకొని ఆచరించినప్పుడే. శాంతిని బజారులో కొనుక్కోలేం. శాంతిని మనలోనే మనం ఉత్పత్తి చేసుకోగలం. ఎలా చేయగలం? సాధన ద్వారా, ధ్యానం, భజన, పఠనం, శ్రవణం ద్వారా శాంతిని పొందగలం.

తైత్తరీయోపనిషత్‌లో వ్యాఖ్య, "నేను ఆనందం నుంచి వచ్చాను. ఆనందం కోసం జీవిస్తున్నాను. ఆ పవిత్రమైన ఆనందంలో లయమవుతున్నాను". కాని మనకో సందేహం కలుగుతుంది. నాకెన్నో బాధలున్నాయి. ఇది సంభవమా? అని. ఋషిపుంగవులు చెప్పిన విధానం అనుసరిస్తే మనకు ఆ సత్యాలు గోచరిస్తాయి. స్వామి ఓంకార్ చెప్పినది అదే. "మీ ఉచ్ఛ్వాస నిశ్వాసలలో శాంతిని అనుభవించండి" మన పంచేంద్రియాలు బాహ్య ప్రపంచంలో ఉన్న విషయాల్ని అందించి ఏకాగ్రతను భంగం కలుగచేస్తాయి.

ఇంద్రియాలను జయించాలి. మనకు నిద్రలో మన చుట్టూ ఉన్న బాహ్య ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలియదు. ఇంద్రియాలన్నీ నిద్రావస్థలో ఉంటాయి. అదే విధంగా, ధ్యానంలో ఉన్నప్పుడు ఇంద్రియాలన్నీ నిస్తేజంగా ఉంటాయి. చైతన్యశక్తి మేల్కొంటుంది. ధ్యానమే హృదయాంతరాళంలో ఉన్న ఆనందాన్ని వెలికితీసే తాళంచెవి. అంతర్ముఖులైతే భగవంతుణ్ణి దర్శించగలరు.

ఓంకార్‌జీ ఎన్నో సంవత్సరాలు ధ్యానం చేశారు. శాంతిని పొందగలిగారు. మనం కూడా అదే చేయాలి. అప్పుడే మనం శాంతి ఆశ్రమానికి న్యాయం చేయగలం.

ఆధ్యాత్మిక జీవనంలో కేవలం ధ్యానం సరిపోదు. భక్తి కూడా అవసరం. యోగ, ధ్యానాదులతో భక్తిని జోడించాలి. భక్తి అంటే ఏమిటి? గుడికెళ్ళడం, పళ్ళు, పూలు, దక్షిణ అర్పించడం మాత్రమేనా? భగవంతుని తెలుసుకోవాలనే గాఢమైన కోరిక. తెలుసుకోవడమంటే, భగవంతునిలో తాదాత్మ్యం చెందడం. మనం కోరినది దొరికితే మనం భక్తి అనుకొంటున్నాం. కొన్ని పవిత్రమైన ప్రదేశాలకు వెళ్ళితే భక్తిభావం కలుగుతుంది. ఆ భావం అక్కడ నుండి వచ్చేయగానే కొన్నాళ్ళకు పోతుంది. భక్తి అంటే మానసిక, శారీరక ఇబ్బందులున్నా భగవంతుడంటే ఆసక్తి పోకూడదు. అదే సరైన భక్తి. భగవంతునిపై ప్రేమ భగవంతుడంటే గాఢమైన కోరిక కలిగి ఉండడమే సరైన భక్తి. భగవంతుడికి చేసే ఆరాధనలో ఆనందం పొందగలిగితే అదే భక్తి. మనసా వాచా కర్మణా (మనోవాక్కాయలు) పూర్తిగా నిమగ్నమై చేసే ఆరాధనే భక్తి. ధ్యానం చేసేటప్పుడు కూడా శరీరం, మనస్సు, ఆత్మలు పూర్తిగా లగ్నం కావాలి. ఇవి గార్గుడు నారద సూత్రాలలో చెప్పిన సూక్తులు. యాంత్రికంగా స్నానం చేయవచ్చు కాని భక్తి విషయం అలా కాదు. భక్తి భావనలో మునకలు వేయాలి. నారద భక్తి సూత్రాలలో నారదుడు చెప్తాడు – బాహ్య అంతరకర్మలలో పూర్తి అంకిత భావం కలిగియుండాలని, ధ్యానంలో భక్తితత్పరతతో ఆత్మ నివేదన చేయాలి.



ఆకలి ఉంటే అన్నీ రుచిస్తాయి. భగవంతుడు కావాలనే కోరిక ఉన్నప్పుడు ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోగలం. నిత్య జీవితంలో భగవంతుడంటే మనకు కోరిక వుంటే ఎక్కువ సమయం గడపాలి. ధ్యానం కోసమో, భజన కోసమో కూర్చుంటే భగవంతుని కోసం సమయం వెచ్చిస్తాం. మీరు భగవంతుణ్ణి ప్రేమించినట్లయితే సాధనకు కూర్చోండి.

మన భావనల గురించి ఓ చిన్న వృత్తాంతం చెప్పుకొందాం. రోజూ కూలీ నాలీ చేసుకొనే ఓ ఆసామి రోజూ హారతి సమయానికి కృష్ణ మందిరానికి వెళ్ళేవాడు. ఓ రోజు అతను ఆలస్యంగా వెళ్ళేసరికి హారతి ఇచ్చేసి పూజారి బయటకు వచ్చేశాడు. అది తెలుసుకొన్న కూలీ చాలా నిరాశ చెంది అయ్యో అని బాధపడ్డాడు. పూజారి అతనితో ఇలా బేరం చేశాడు. ఇప్పుడు నీవు అయ్యో అన్నావు అన్నావు కదా, అది నాకిస్తే నేను రోజూ హారతిచ్చి సంపాదించిన పుణ్యం నీకిస్తాను అన్నాడు. కూలీ, చాలా సంతోషించి వెంటనే ఒప్పుకొన్నాడు. ఆ రాత్రి భగవంతుడు ఆ కూలీ కలలో కనిపించి నీవు ఆర్తితో 'అయ్యో' అన్నావు అదే నాకు ప్రీతి. రోజూ యాంత్రికంగా పూజారి ఇచ్చే హారతి కంటే అని చెప్పాడు.

'అహం బ్రహ్మోస్మి'లో సత్యాన్ని గ్రహించాలంటే భగవంతుని గుణాలు మనం అలవరచుకోవాలి. సాధన అంటే భగవంతుణ్ణి అన్వేషించడం. పూజలతో ధ్యానంతో కాదు.

శాంతి ఆశ్రమమంతటా మంచి సూక్తులు రాసి ఉన్నాయి. వాటిని నిత్య జీవితంలో అమలుపరచండి. ఆనందం కోసం మనం బయట వెతుకుతాం. సూది ఇంట్లో పడిపోతే బయట వెతికే ముసలమ్మవలె, నిధి మనలోనే ఉంది. కాని మనం బిచ్చగాళ్ళలా జీవిస్తాం. మనలో ఉన్న ఆనందం, ప్రేమ, అనుభవించకుండా ఇంద్రియాల ద్వారా వచ్చే ఆనందం పొందాలనుకుంటాం.

నిత్య జీవితంలో అందరికీ ఇబ్బందులు ఉంటాయి. ఇబ్బందులు వచ్చినప్పుడు ఎవ్వర్నీ నిందించవద్దు, దూషించవద్దు. అందువలన ప్రశాంతత కోల్పోతారు. ఆనందాన్ని మన మనస్సు లోనే ఉత్పత్తి చేయవచ్చు. మానసిక ఆనందంతో సాధన చేస్తే దైనందిన బాధలు దరికిరావు.

---

**నీవు ఏది సత్యమని నమ్ముదువో దానిని గట్టిగా పట్టుకొనవలెను. ఎన్నడును విడువవలదు. సత్యమనగా ఎన్నడును మార్పునొందని జ్యోతియే.**

**– స్వామి ఓంకార్**

---

**హృదయంలోని రాగద్వేషాలు పరిష్కారమైతే సమాజ సమస్యలన్నీ పరిష్కారమవుతాయి.**

**– స్వామి తత్త్వవిధానంద సరస్వతి**

# ధ్యానం ఎలా చేయాలి ?

**- పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానందగిరి**
వ్యాసాశ్రమం, ఏర్పేడు

**(శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా తేది 18.12.2017న ఇచ్చిన దివ్య సందేశ సారాంశము)**

భగవంతుని చేరుటకు ధ్యానం సరైన మార్గం. ధ్యానం రెండు విధాలు. సగుణరూప ధ్యానం, నిర్గుణ ధ్యానం. సగుణరూప ధ్యానంలో ఇష్టదైవ రూపాన్ని ధ్యానిస్తూ చేసుకొనవచ్చును. విశ్వరూప ధ్యానం సగుణ ధ్యానం పరమాత్మను విశ్వరూపుడిగా భావించి ఆ రూపాన్ని ధ్యానించడం. నిర్వికార ఉపాసనలో దేహ భావన, ప్రాణ భావన వదిలేసి పరమాత్మను నేనైయున్నాను అని భావించి ధ్యానం చేయాలి. దీనినే 'సోహం', ధ్యానం అని అంటారు. ఏకాగ్రత కుదిరితేనే ధ్యానం చేయడానికి వీలవుతుంది. యోగ ముద్రలతో ధ్యానం చేయవచ్చును. షణ్ముఖ ముద్ర విశిష్టమైన ముద్ర. కర్మేంద్రియాలను నియంత్రించడమే ఈ ముద్ర యొక్క విశిష్టత. షణ్ముఖ ముద్రలో బొటనవ్రేళ్ళతో చెవులు మూయాలి. కళ్ళు రెండు వ్రేళ్ళతో మూయాలి. బాహ్య ప్రపంచంలో వినబడే శబ్దాలు వినబడకుండా, బాహ్య ప్రపంచంలో కనబడే దృశ్యాలు కనపడకుండా, చెవులు, కన్నులు మూసి అంతర్ముఖులు కావాలి. అప్పుడే ఏకాగ్రత సిద్ధిస్తుంది. భ్రామరీ ముద్రను పట్టి కొంతమంది ధ్యానం చేస్తారు.

ఈ చరాచర జగత్తులో స్వరూపాలన్నీ సచ్చిదానంద రూపాలే. బ్రహ్మ నిష్ఠాయతే నమో నమః. శ్రీ శాంత్యాశ్రమంలో చరాచర స్వరూపాలన్నీ ఓంకారస్వామి స్వరూపాలే. ఓంకార స్వామీజీ మరొక వివేకానందస్వామి. పశ్చిమ దేశాల్లో వివేకానందస్వామి ఆధ్యాత్మిక భావనలు ప్రచారం చేసినట్లే, ఓంకార స్వామీజీ శాంతి సందేశాన్ని ప్రాక్ పశ్చిమ దేశాల్లో ప్రచారం చేశారు. అందరూ పరమాత్మ స్వరూపులే అని స్వామీజీ ఆదిశంకరులవలె అద్వైతాన్ని ప్రబోధించారు. బుద్ధ భగవానుడే ఓంకారస్వామి. అహింసాతత్త్వాన్ని బుద్ధుడు బోధించినట్లే, ప్రపంచ యుద్ధ కాలంలో లోకశాంతి కొరకు ప్రార్థనలు జరుపుతూ, మానవజాతిలో సామరస్యం సమకూర్చుమని సచ్చిదానంద స్వరూపుడైన భగవంతుని ప్రార్థిస్తూ శాంతి సందేశాన్ని అందించారు. ఓంకారాన్ని జపించి తపస్సు చేసిన ఓంకారస్వామీజీ ప్రణవ స్వరూపులు. ఓంకారం ఏడుకోట్ల మంత్రాలకు మూలం. అన్ని మంత్రాలు ఓంకారంతోనే ప్రారంభమవుతాయి. ఓంకారమే నాలుగు వేదాల స్వరూపం.



బ్రహ్మదేవుని మానస పుత్రులైన సనత్కుమారాదులు ఓంకార స్వరూపాన్ని తెలుసుకోవాలని బ్రహ్మదేవుని ప్రార్థించారట. అందుకు బ్రహ్మదేవుడు ఈ విధంగా పలికాడు. "ఓమ్ మిత్యతే అక్షరం......... సర్వం ఓంకారమేవ, ఓంకారమేవ". సృష్టి అంతా ఓంకార పరబ్రహ్మం. భూత, భవిష్య వర్తమానాలు ఓంకార మయం. ఓంకారం పరమాత్మ రూపం. సగుణ రూపంగా కన్పించేది ఓంకారమే. నిర్గుణ రూపమూ ఓంకారమే. సనత్కుమారాదులకు బ్రహ్మదేవుని వివరణ తృప్తినివ్వలేదు. విష్ణుదేవుని వద్దకు వెళ్ళి అడిగారు. ఓంకారం స్వరూపం గురించి వివరించమని. శ్రీ మహావిష్ణువు ఈ విధంగా విశదీకరించాడు. 'ఓం అనేది శబ్దం. భూమి అంతా ఓంకారం. జలం అంతా ఓంకారం. ధ్వని రూపం ఓంకారం. వాయువంతా ఓంకారం. శబ్ద గుణాత్మక ఆకాశం ఓంకారం. చెవులు మూసుకొంటే వినిపించేది ప్రణవ నాదం' అని పలికాడు. బ్రహ్మ మానస పుత్రులకు ఇంకా సందేహ నివృత్తి కలుగలేదు. వారంతా శివుడి దగ్గరకు వెళ్ళారు. వారు వస్తున్న సంగతి ముందు తెలుసుకొన్న మహాదేవుడు చిన్ముద్రతో కూర్చుని ధ్యానమగ్నుడై యున్నాడు. చిన్ముద్రతో కూర్చుని ప్రణవనాదం చేస్తున్న దక్షిణామూర్తిని చూడగానే వారి సంశయాలు పటాపంచలైపోయాయి.

ఓంకారస్వామి ప్రణవనాదంతో తరించారు. ఇతరులను తరింపచేశారు. ఆ విధంగా ఆయన అవతార పురుషుడు. ప్రణవాన్ని దైవభావంతో 18 సార్లు జపిస్తే ఏకాగ్రత ఏర్పడి చంచల భావం పోతుంది. దీర్ఘంగా ప్రణవాన్ని గానం చేయాలి. అలా చేయడం వలన ఏకాగ్రత కుదురుతుంది.

ఆయనను ఎముక దానం చేసినందుకు అపరదధీచి అన్నారు. కాని, దధీచి మరణించిన తర్వాత ఎముక నిచ్చారు. ఓంకార స్వామి బ్రతికియుండగా తన కాలిలో ఎముకను కోయించి దానం చేశారు. ఆ విధంగా ఆయన దధీచి కంటె గొప్పవారు. అటువంటి మహానుభావుడు స్థాపించిన శ్రీ శాంతి ఆశ్రమానికి నూరేండ్లు వచ్చాయి. ఈ ఆశ్రమ నిర్వహణ బాధ్యత మాతాజీ జ్ఞానేశ్వరికి అప్పచెప్పారు. ఆమె ఆత్మ జ్ఞాన స్వరూపిణి. ఆమె ఆత్మజ్ఞానమంతా పవిత్రమైనది. 'సోహం' ధ్యానంతో ఓంకార స్వామీజీ అద్వైత సంప్రదాయాన్ని ప్రపంచానికి తెలియజేశారు. ధ్యానం ఎలా చేయాలో ఆచరణలో పెట్టి అందరిచేతా చేయించారు.

**నీ తలపులు, మాటలు, క్రియలు పరిశుద్ధముగా నుండవలెను. కామము, క్రోధము, లోభము మన మనస్సులో నుండి సంపూర్ణముగా అదృశ్యము కావలెను.**
**- స్వామి రామదాన్**

# భక్తికి పరాకాష్ట

**- పూజ్యశ్రీ స్వామిని శీలానంద**
చిన్మయారణ్యం, ఎల్లాయపల్లె

**(శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా
తేది 18.12.2017న ఇచ్చిన దివ్య సందేశ సారాంశము)**

శ్రీ మదోంకార స్వాముల ఉపన్యాసములు హృదయానికి సూటిగా తగులుతాయి. ఉపనిషత్ సూక్తులు, మహాత్ములు తాము జీవితంలో ఎదుర్కొని అనుభవించిన అనుభవాల నుండే వచ్చినవి. శ్రీ శాంతి ఆశ్రమం ముముక్షువులకు శాంతిని ప్రసాదించే కేంద్రం. శాంతి కేంద్రం బయట ఎక్కడో లేదు. మన లోపలే ఉంది. శ్రీ ఓంకార స్వామీజీ 'కాస్మిక్ ఫ్లాషస్'లో చెప్పిన అంశాలు ఉపనిషత్ సారాంశాన్ని తలపిస్తాయి. ప్రశ్నోపనిషత్తులో ప్రాణశక్తి గురించి, మాండుక్యోపనిషత్తులో ప్రణవ స్వరూపం గురించి చెప్పిన విషయాల్ని మనకు శ్రీ ఓంకార స్వామీజీ తాను అనుభవించిన 'కాస్మిక్ ఫ్లాషస్'లో మనందరికీ అర్ధమయ్యే భాషలో చెప్పారు. సంకల్పాలు తగ్గిస్తే శాంతి కలుగుతుంది. ఏదో చెయ్యాలనే సంకల్పం వలన ఆరాటం, అందువలన అశాంతి కలుగుతుంది. మనఃపూర్వక శరణాగతి చేసినప్పుడు, మన ఆలోచనల వెనుక పరమాత్మ ఆధారభూతుడుగా ఉన్నాడని మనస్సులో భావించాలి. నిష్కామభక్తి అనగా ఏ కోరికా లేకుండా భగవంతుణ్ణి ప్రార్ధించడం, నిష్కామ ప్రేమ, భగవంతుడు తప్ప నాకెవ్వరూ అఖ్ఖర్లేదు అనే భావనలతో ఉన్నప్పుడు, భగవంతుని సాన్నిహిత్యం లభిస్తుంది. 'భగవంతుడు నాలో ఉన్నాడు' అన్న అద్వైత భావన మనిషికి ఆత్మబలం చేకూరుస్తుంది. అవధుల్లేని భవసాగరంలో మనం బుడగల్లాంటి వాళ్ళం. అలల్ని సముద్రం నుండి వేరు చేయలేనట్లే భవసాగరం నుండి మనల్ని వేరుచేయలేము.

భక్తి అంటే ఏమిటీ? వ్రతాలు, నోములు, కోరికలతో చేసే పూజలా? విపరీతమైన కర్మకాండతో కూడుకొని, కోరికలు సిద్ధించడం కోసం చేసే హోమాలు, జపాలు మూఢ భక్తికి దారి తీస్తాయి. మూఢ భక్తి వ్యర్ధం – జ్ఞానంతో కూడిన భక్తి మనకు కైవల్యాన్ని ఇస్తుంది. మనం ఒకళ్ళమే అన్ని పనులు చేయలేము. మనమంతా ప్రపంచంలో ఎంతోమందిపై ఆధారపడి జీవిస్తున్నాం. మన జీవితం ప్రకృతిపైన, మిగతా జీవులపై ఆధారపడి యున్నది. ఎవరు నిజమైన స్వతంత్రుడు? నిజమైన స్వతంత్రుడు ఎవరూ లేరనే చెప్పాలి. భక్తికి పరాకాష్ట 'సోహం'. నేను అనే భావం ఉన్నంతవరకు భక్తి పరిమితమైపోతుంది. అద్వైత భావన భక్తికి పరాకాష్ట అంటూ ఆమె తన దివ్య సందేశాన్ని ముగించారు.



# విశ్వ శాంతి

**- పూజ్యశ్రీ స్వామిని నిర్విశేషానందగిరి**

**(శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా
తేది 17.01.2017న ఇచ్చిన దివ్య సందేశ సారాంశము)**

కలియుగంలో భగవంతుడు ప్రసాదించిన రెండు అపురూపమైన వరాలు శ్రీ మలయాళ స్వాముల వారి వ్యాసాశ్రమం, శ్రీ ఓంకార స్వామీజీ స్థాపించిన శాంతి ఆశ్రమం. ఈ రెండు ఆశ్రమాలు రెండు జ్ఞాన నేత్రాలు, రెండు కల్పవృక్షాలు. ఎంతోమంది జిజ్ఞాసులు, ఋషి సత్తములు ఈ కల్పవృక్షాల క్రింద తపస్సు చేసేవారు. పరమాత్ముని అనుగ్రహంచేత భూమిపై అవతరించిన మహాత్ములు శ్రీ మలయాళ స్వాములు, శ్రీ ఓంకార స్వాములు. ఇటువంటి ముక్త పురుషులకు తోడుగా కొందరిని భగవంతుడు పంపిస్తాడు. శాంతి ఆశ్రమాన్ని ఇరవై రెండేళ్ళ వయసులో శ్రీ ఓంకార స్వామీజీ స్థాపించారు. ఈ ఆశ్రమ సంరక్షణకు, ఆశ్రమ వాసుల బాగోగులను చూసుకొంటూ తల్లిలా కాపాడే మాతాజీ జ్ఞానేశ్వరిని, ఆమె సోదరి శాంతి కుమారిని ఓంకార స్వామీజీ వారికి తోడుగా ఇచ్చాడు భగవంతుడు. అతి పిన్న వయసులోనే ఈ సోదరీమణులు ఆశ్రమానికి విచ్చేసి నిస్వార్ధ సేవలు చేశారు. పూజ్య మాతాజీ జ్ఞానేశ్వరి 75 ఏళ్ళుగా ఆశ్రామానికి సేవలు అందిస్తూ ఈనాటికీ ఆశ్రమవాసులకు, సందర్శకులకు శాంతిస్వరూపిణిగా స్వాంతన కలిగిస్తున్నారు. శ్రీ శాంతి ఆశ్రమం జ్ఞాన నేత్రం అనడానికి కారణం, ఆశ్రమంలో అడుగిడగానే ఆణిముత్యాల్లాంటి సూక్తులు ఆశ్రమ మంతటా దర్శనమిస్తాయి. అన్ని మతాల సారాంశం ఉపనిషత్, గీతా సారాంశములే ఈ వాక్యాలు. ఇవి చదివి మననం చేసుకొనే సందర్శకులకు, ఆశ్రమ వాసులకు జ్ఞానోదయం కలుగుతుంది.

మహాత్ముల జీవిత చరిత్రలు ప్రతిరోజు పారాయణం చేయాలి. ముఖ్యంగా ఓంకార స్వామిజీ వారి చరిత్ర. మానవ సేవే మాధవసేవగా భావించి, తోటపల్లి కొండలలో ఆశ్రమం స్థాపించి, చుట్టుప్రక్కల ఉన్న పల్లెవాసులకు వైద్య, విద్యా సౌకర్యాలు అందించారు. ఆరు సంవత్సరాలు మౌనదీక్షలో ఉండి వారికి స్ఫురించిన సూక్తులను "మౌనపుఘడియలు"గా రచించి (On the Hours of Silence) 'నిశ్శబ్ధమే భగవంతుని భాష' అని బోధించారు. ప్రార్ధన, ధ్యానము హృదయాన్ని శాంతితో నింపుతాయి. ఆత్మసాక్షాత్కారానికి దారి తీస్తాయి అని స్వామీజీ తెలియజేశారు. బుద్ధ భగవానుడేవిధంగా అహింసను బోధించాడో అదే విధంగా ఓంకార స్వామీజీ అహింసను బోధించారు. బుద్ధునివలె తపస్సు చేసుకోవాలనే ఆకాంక్షతో

హిమాలయాలకు వెళ్ళి తపస్సు చేశారు. బుద్ధుడు ఏవిధంగా తపస్సు చేసి జ్ఞానాన్ని పొంది, విశ్వమానవాళికి శాంతిని ప్రసాదించాడో అదే విధంగా విశ్వశాంతికి ఓంకార స్వామీజీ అహర్నిశలు కృషి చేశారు. వివేకానందునివలె అమెరికా వెళ్ళి ప్రపంచ శాంతికి – ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించారు.

సాధు మహాత్ములు ఫలవృక్షాలవలె పరోపకార జీవులు. తాము పరుల నుండి ఏమీ ఆశించకుండా లోకానికి సేవలు అందిస్తారు. మానవుడిని ఒడి (తల్లి ఒడి), బడి, గుడి, ఈ మూడు సంస్కరిస్తాయి. "పక్షులు ప్రార్థిస్తున్నవి, సముద్రము ప్రార్థిస్తుంది, పంచభూతములు ప్రార్థిస్తున్నవి. ఓ మానవుడా నీవేల ప్రార్థించవు?" అనేవారు ఓంకార స్వామీజీ.

శ్రీ ఓంకార స్వామీజీ స్వామి రామతీర్థులను గురువుగా భావించారు. వారి స్ఫూర్తితో తపస్సు గావించారు. మలయాళ స్వాముల వారు స్వార్థ రహిత సేవాపరులగుటచే ఓంకార స్వామీజీ వారికి సన్నిహితులు. వ్యాసాశ్రమమువలె శ్రీ శాంత్యాశ్రమము ముముక్షువులకు కల్పతరువువలె భాసించుచున్నది. శతాబ్ది జరుకొనుచున్న శ్రీ శాంతి ఆశ్రమం సహస్రాబ్దిని జరుపుకోవాలని సర్వేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ...

.. ఓం తత్‌సత్ ...

---

**ఎప్పుడెప్పు డెక్కడెక్కడ వ్యక్తుల యందు గాని,**
**ప్రకృతి యందు గాని, మహాత్మ్యము గాని, యద్భుత శక్తి గాని, వైభవము గాని,**
**ఉత్కృష్ట సౌందర్యము గాని గోచరమగునో అక్కడ ప్రేమోదయమగును.**

**– స్వామి జ్ఞానానంద**

---

**ఆలోచన నీ శరీరంలోనికి శక్తినిస్తుంది. చెడు ఆలోచనలు, భయమును పూర్తిగా వర్జించు. నీ ఇచ్ఛా శక్తిని విజ్ఞానంలో కలిపి వాడితే నీవేదైనా సాధించగలవు.**
**"భయం" అభివృద్ధికి అడ్డుగోడ.**

**– స్వామి పరమహంస యోగానంద్**



# పరోపకారార్థం - ఇదం శరీరం

**- బ్రహ్మచారి హరి హర సుబ్రహ్మణ్యం**

**మనస్సు కరిగిన పరమయోగి :-**

ఆగష్టు '1950'లో ఆ తండ్రి తన కూతురును తన చేతుల్లో మోసుకురావడం చూసి ఓంకార్ స్వామి వారెవరు? ఏమయ్యింది? అని అడిగి తెలుసుకున్నారు. ఎవరూ ఎముక ఇవ్వకపోతే ఆ చిన్నపిల్ల నడువలేదు. జీవితమంతా బాధపడుతూ ఉండును అని తెలుసుకున్నారు. స్వామి వారి హృదయం ద్రవించింది.

"సంత్ హృదయ నవనీత సమానా" గదా! కాదు, కాదు సంతుల హృదయము వెన్న కంటే మృదువైనది. వెన్న తన తాపం వలన కరుగుతుంది. కాని మహాత్ముల హృదయాలు ఇతరుల తాపాన్ని చూసి కరుగుతాయి. సిదార్థునికి ఏ నొప్పియో, కష్టమో లేదు. ఇతరుల కష్టాలు, మృత్యువు ముసలితనమును జూచియే గదా విరక్తి పొందారు. ఆరంభ దశలోనే ఇట్లైతే, అందరిలోను తనను జూసే సిద్ధపురుషుని గురించి ఏం చెప్పాలి.

రామకృష్ణ పరమహంసుల అంతిమ రోజులవి. ఇంటిలోపల మంచములో పడుకుని యున్నారు. హఠాత్తుగా తన పరిచారక శిష్యునితో "బయట ఎవరో పసరికబయలు మీద నడుస్తున్నాడు. నా రొమ్ము మీద నడుస్తున్నట్లు ఉంది. అక్కడ నడవవద్దని చెప్పమన్నారు.

**"ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోర్జున ।**
**సుఖంవా యదివా దుఃఖం సయోగీ పరమో మతః ॥** *(భగీ : 6-32)*

అని గదా గీతోక్తి. జీవుడు అన్ని శరీర అవయవాలతోను సమంగా తాదాత్మ్యము పొందేటట్లు, అన్ని అంగాల నొప్పులను సమంగా భావించేటట్లు అందరిలోను తాదాత్మ్యం పొంది వారి సుఖ దుఃఖాలను సమంగా భావించేవారు పరమయోగి.

**ఇది మహాత్మా గాంధీకి నచ్చిన పాట :-**

**"వైష్ణవ జనతో తేనే కహియే । పీడు పరాయీ జాణీరే" ॥**

ఇతరుల నొప్పి, పీడలను సానుభూతితో చూసేవాడే భగవంతునికి చెందినవాడు.

మనస్సు కరిగితే చాలునా? ఆ కనికరము కార్యరూపము దాల్చాలి గదా? "నా ఎముక ఇస్తానని వాగ్దానము చేసాను" అని ఆత్మకథలో వ్రాసుకున్నారు స్వామీజీ.

**"యాన్యస్మాకర సుచరితాని తాని త్వయోపాస్యాని"** *(తై.ఉ. 1-11-2)*

మహాత్ముల మంచి ప్రవర్తనను ఆదర్శంగా తీసుకుని సాధకులు వాటిని అనుష్ఠించాలి. మహాత్ములకు ఏది సహజమో దానిని సాధకులు ప్రయత్నించి చేయాలి. భగవాన్ కృష్ణుడు గీతలో

**"అద్వేష్టా సర్వ భూతానాం మైత్రః కరుణ ఏవచ"** *(భగీ : 12-13)*

**"దయా భూతేషు** *(భగీ : 16-2)*

అనియు చెప్పారు.

**వెంటనే :-**

**"గ్రహీత ఇవకేశేషు, మృత్యునా ధర్మమా చరేత్"** అనేది ఆర్యోక్తి. మృత్యువు జుట్టు పట్టుకుని ఉన్నట్లు, తొందరగా ధర్మాన్ని ఆచరించాలి. శరీరము ఎంతో కాలము నిలువక పోవచ్చు. అది ఎప్పుడు పోవునో ?

**"మఘువన్ మర్త్యం వా ఇదం శరీరం, ఆత్తం మృత్యునా"** *(చా.ఉ : 8-12-1)*

"ఓ ఇంద్ర, ఈ తనువు మరణశీలి. అది ఎల్లప్పుడు మృత్యువు పట్టులోనే ఉంది". ఇంద్రునికి ప్రజాపతి యొక్క ఉపదేశమిది. అందుకనే కాబోలు "మంచి చెయ్, నేడు చెయ్, ఇప్పుడే చెయ్" అనే లోకోక్తి వచ్చింది."

మరి ఆలస్యము లేక పనిచేసేవారు స్వామీజీ తన సుహృత్ జనులను సంప్రదించ లేదు. ఆశ్రమములో ఉన్న వారి సలహా అడగలేదు. డాక్టర్లతోను చర్చించలేదు. పరిస్థితిని చూచి క్షణం కూడా ఆలస్యము చేయక నేనిస్తాననేసారు.

స్వామి బ్రహ్మానందజీ మహరాజ్ (దివ్య జీవన సంఘం, హృషీకేష్) ఇలా చెప్పేవారు. "ఒకరు ఒకప్పుడు ఇలా చేసారని చదవడం వలన ప్రయోజనము లేదు. అందులోంచి మనము గ్రహించవలసినదేమిటని ఆలోచించాలి."

సాధారణ మనుష్యుని సంకల్పము అస్థిరమైనది. వాని చిత్తములో ఎన్నో వాసనలు ఉంటాయి. వాటిలో కొన్ని పరస్పరం పొంతనలేనివి కూడ. ఇవ్వాళ తూర్పు దిక్కుకు వెళ్ళాలని తోస్తే రేపు పడమర వైపు వెళ్దామని తోచవచ్చు.

**"బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽ వ్యవసాయినాం"** *(భగీ : 2-41)*

కనుకనే మంచి చేయాలనే తలంపు వస్తే వెంటనే చేయమంటారు. ఆ పాప (పేరు – నిర్మల) బాధపడుతున్నది. కనుక ఆ బాధను త్వరగా తీర్చడమే ఉచితము. ఒకరికి పాలు అవసరముగా కావాలి. ఇవ్వకపోతే మరణిస్తారట. అప్పుడు పాలు ఇవ్వక,"ఒక సంవత్సరం తరువాత మొదటి వార్షిక శ్రాద్ధ సమయాన, ఇప్పుడు పెరుగు తచ్చానండి" అంటే ఏమి లాభము.

**కొత్త మనిషికి :-**

నిర్మల తండ్రి ఓంకార స్వామీజీకి అతి ప్రియమైన ఆంతరంగ శిష్యులు కారు. ఆశ్రమ పోషకులూ కారు. కనీసం ఆశ్రమ నివాసి కూడా కారు. అప్పుడే స్వామి వద్దకు వచ్చిన అపరిచితులు. కనుక, ఎల్లలెరుగని తన కృప కారణముగానే స్వామీజీ ఆ వాగ్దానం చేశారు. దీయతే ఽనుపకార (అంతే తనకు ఉపకారము చేయనివారికి ఇచ్చుట). ఈ లోకములో మూడు రకాల దాతలున్నారు. మొదటి రకానికి చెందినవారు "ప్రోగుపాటి ఈయనిరావు"



గారు. డబ్బు ఎక్కువ సంపాదించి ప్రోగు చేయడమే వారి ధ్యేయము. స్వార్థ పరాయణులు. సంకుచిత హృదయము గలవారు. ఎవరికీ ఏది ఇచ్చుటకు ఇష్టపడరు. నిర్బంధం వలన ఎప్పుడైనా, ఎవ్వరికైనా ఇవ్వవలసివస్తే, అది వారికి దుఃఖం కలిగించును. తీసుకునే వారిని దుయ్యపట్టుదురు. రెండవ రకానికి ప్రతినిధి "బదులుపూరు, చతుర్రావు" గారు. తను ఇప్పుడు ఇస్తే పుచ్చుకున్నవాడు తనకు ఏ ప్రత్యుపకారం చేస్తారని లెక్కబెట్టే స్వభావం వారిది. లేదా, ముందుగా తాను వారి నుండి పొందిన ఉపకారానికి ప్రతిగా చేస్తారు.

ప్రత్యుపకారముగ కాకనో, చేయు ఉపకారానికి ప్రతిఫలం ఆశించకనో, చేయు ఉపకారము ఉత్తమయినది. అట్టి ఉపకారం స్వభావం అరుదు. అది ఎంత అరుదో చెప్తూ ఒక కవి, ఆ స్వభావముతోపుట్టిన వారిలోనే అది ఉంటుంది. ఇతరులు ప్రయత్నించి పెంచుకోలేరు అనేసారు (కొంచెం అతిగా)

**అడగకుండానే :-**

చిన్నతనం నుండే ఓంకారస్వామికి ప్రకృతి చికిత్స (Nature Cure) ప్రియమైనది. కనుక వాల్తేర్ ఆశ్రమ భూమిలో కొంత భాగము, కొన్ని కుటీరములు, ఒక బావియూ ఒక ప్రకృతి చికిత్స యోగికి ఇచ్చారు. నిర్మల తండ్రి ఆ ప్రకృతి చికిత్స చేసే యోగి గురించి విని, వారి వద్ద చికిత్స చేయించుకుందామని తన పాపతో వచ్చియుందురు. ఆ పాప సమస్య పరిష్కరించలేనిదని ఆ యోగి చెప్పారు.

అప్పుడు ఆ తండ్రి చికిత్సాలయాన్ని చేరియున్న శాంతి ఆశ్రమములోకి వచ్చారు. దిక్కులేని వారికి దైవమే దిక్కు. వచ్చినవారిని చూచి స్వామి అడిగినప్పుడు వారు తన కథను చెప్పారు. కాని, అప్పుడు ఎముక ఇవ్వమని స్వామిని కోరలేదు. వారి నిస్సహాయ స్థితిని తెలుసుకున్న స్వామి, వారు అడగకుండానే తన ఎముకను ఇస్తానన్నారు.

ఒకరు వచ్చి ఎముకను కోరితే ఇస్తానంటారా? బహుశ ఒప్పుకోరు. ఒక్కొక్కరు వెక్కిరించి, వెక్కిరించి పంపేయవచ్చు. సంతోషముగా తన ఎముకలను దేవతలకు ఇచ్చిన దధీచి మహర్షి కూడ మొదట సరదాగా మాట్లాడుతూ, ఈ సామాన్య లోకం తీరును అవలంబించారు గదా! వీరు చెప్పారు "దేవతలారా! అన్ని ప్రాణులకు ప్రాణం అతి ప్రియమైనది గదా! ఎవరు తన జీవితాన్ని త్యాగము చేయుదురు?"

అందుకనే ఓంకారస్వామిని నవీన దధీచి ఋషి అంటారు. దధీచి దేవతులు తన్ను అడిగితేనే తన ఎముకలను ఇచ్చారు. ఓంకారస్వామియో, అడగకుండానే ఇచ్చారు.

**మాట నిలబెట్టుకుంటాను :-**

స్వామివారి భక్తులూ, మిత్రులూ, ఆశ్రమవాసులూ కలత చెందారు. అనవసరంగా స్వామి ఈ కష్టాలను తెచ్చిపెట్టుకుంటున్నారని వారి అభిప్రాయము. కాని స్వామి తమ నిర్ణయాన్ని మార్చుకోలేదు. "భగవంతుని సంకల్పము మేరకే అన్ని జరుగును. వారి సంకల్పం లేక గడ్డి పరక కూడ కదలదు. కావున ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాను" అన్నారు.

మాట తప్పితే సత్యాన్ని తిరస్కరించి అసత్యాన్ని స్వీకరించునట్లవును గదా !

**"సత్యేన పంథా వితతో దేవయాన్"** *(ము.ఉ. : 3-1-6)*

**"2సత్యమితి సత్యవచారాథీతరః"** *(తై.ఉ. : 1-9-1)*

సత్యాన్ని పాటించాలి. అదే ముక్తికి సోపానము అని ఆచార్య రాథీతరుల బోధనము. కలియుగములో సత్యాన్ని అంటకుని యుండేవారు. లక్ష్యాన్ని చేరుతారని రామకృష్ణ పరమ హంసులు చెప్పేవారు.

రామకృష్ణ పరమహంస సత్యాన్ని నిజ జీవితములో పాటించారు. ఇది చేయనని ఒక మాట నోటి నుండి వెలువడితే అది చేయరు. చేస్తానని చెప్తే చేయకుండా ఉండరు. తినను అంటే ఎంత ఆకలిగా యున్నా తినరు. ఒకరింటికి వస్తానంటే, ఉగ్రమైన ఎండైనా, వర్షం కురుస్తున్నా, తుఫాను అయినా లక్ష్యపెట్టక వెళ్ళేవారు. ఒకప్పుడు దక్షిణేశ్వరములోనే యున్న ఒకరి ఇంటికి వస్తానని చెప్పారు. కాని గుర్తులేక వెళ్ళలేదు. రాత్రైంది. హఠాత్తుగా ఇచ్చిన మాట గుర్తొచ్చింది. వెంటనే బయలుదేరారు. వారు అక్కడకు చేసరేసరికి, ఆ కుటుంబము వారందరు తలుపులేసి, దీపాలు ఆర్పేసి పడుకున్నారు. గేటు తెరచి లోపల ఒక అడుగుపెట్టి, వెనుకకు వచ్చి గేటు మూసి తన గదికి వచ్చారు.

**"ఇతరుల కోసం తను తెలిసి అపాయమును భరించడం" :-**

కిజ్ జార్జ్ హాస్పిటల్‌లో ఆపరేషనుకు కావలసిన ఏర్పాట్లు చేయమని స్వామీజీ నిర్మల తండ్రికి చెప్పారు. అక్కడ హాస్పిటల్‌లో సూపరింటెండెంటుగా పని చేస్తున్నవారు డా॥ ప్రసాదరావు, డా॥ ఎమ్.వి. రమణమూర్తి అనేవారూ అక్కడే యున్నారు. వారు స్వామీజీ యొక్క భక్తులు. హితైషి, మిత్రులు. వారిద్దరూ స్వామీజీ వద్దకు వచ్చారు. "స్వామీజీ మీ ఆయువు అమూల్యమైనది. దాన్ని అపాయములో పెట్టొద్దు" అన్నారు.

స్వామీజీ అమెరికాలో ఉన్నప్పుడు ఒకరోజు మంచుగడ్డ మీద నడుస్తున్నారు. కాలు జారి పడిపోయారు. తుంటి ఎముక విరిగింది. అమెరికాలో ఒక ఆపరేషన్ జరిగింది. కాని, దాని ఫలితం బాగా లేకపోయింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత డా॥ "కిని" అనే ఎముకల సర్జన్ (శస్త్ర చికిత్సకులు) రెండో ఆపరేషన్ చేసారు. ఆ తరువాత అది సరైంది. వారూ (డా॥ కిని) ఎముక దానముతో తన అతి విలువైన జీవమునకు కీడు చేసుకోవద్దని సలహా ఇచ్చారు.

**"ప్రాణ్ జాయే, పర్ వచన్ న జాయే"** అని హిందీలో ఒక వచనముంది. "ప్రాణము పోయినను ఫర్వాలేదు. మాట తప్పకూడదు". ఎందరు ఎన్ని చెప్పినా స్వామి ఆపరేషన్ చేసుకునే తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

తను రాసిన "మౌనపు ఘడియలు" గ్రంథములో ఒక వ్యాసములో స్వామీజీ, ఇలా వ్రాశారు : "ఋషులు చెప్పినట్లు ఈ జగత్తు యొక్క ఆయుః ప్రమాణము పరిమితమైనది.



మానవ జీవిత ప్రమాణము అంతకంటే స్వల్పము. ఈ స్వల్ప జీవిత కాలమునకు మనము పురుగులవలె ప్రాకుచు, లేదా జలగలవలె ఇతరుల రక్తమును పీల్చుచు వ్యర్థము చేయవలెనా? స్వల్ప కాలపు జీవితమును ధ్యానముననో మానవ సేవ యందునో ప్రతిక్షణమును ఉత్తమ మార్గమున వినియోగించుకొనవలనా?" (అధ్యాయము 64) అదే గ్రంథములో అధ్యాయము '81'లో ఇలా వ్రాశారు : నేను దైవములో యుండి, దైవము నాతో యున్నంతవరకు హృదయము ఆగినను, కొట్టుకొనినను భేధమేమి?

మానవ శరీరము ఆత్మాన్వేషణకు ఉపయోగమైన పనిముట్టు. ఆ అనుభూతిని పొందిన వారికి దేహముతో పనేమిటి? ఇట్టి ఒక మహత్ కార్యము కన్నా ఈ దేహానికి ఏ శ్రేష్ఠమైన ఉపయోగం ఉండగలదు? అని స్వామీజీ అభిప్రాయమని తోస్తుంది.

కేరళలో "పట్టిచ్చాత్రం" గురించి చెప్పారు. "పట్టి" అంటే మలయాళ భాషలో "కుక్క". శ్రౌద్ధమ్ అనే సంస్కృత పదమే మలయాళములో "చాత్తమ్" అయింది. "పట్టిచ్చాత్త" మంటే కుక్క కోసం చేసే శ్రౌద్ధము. ఆ యజమాని యొక్క పెంపుడు కుక్కకు ఆయన మీద ప్రియం ఎక్కువ. ఒకరోజు ఆయన నది అవతల ఉన్న ఊరుకు బయలుదేరారు. కుక్కయు ఆయనతో వెళ్ళింది. నది దగ్గరకు చేరినప్పుడు, ముందడుగు వేయకుండా కుక్క ఆయనను అడ్డగించింది. వెళ్ళిపో అంటే వినలేదు. ఎన్నిసార్లు చెప్పినా పోలేదు. గట్టిగా మొరిగింది. ఆయన ధోవతిని తన నోటితో పట్టి లాగసాగింది. ఆయనకు కోపం వచ్చింది. కుక్కను నెట్టేసి, ఆయన నీటివైపు అడుగు పెట్టారు. జరిగింది ఏమంటే, నీటి ఒడ్డున ఒక మొసలి ఉన్నది. కుక్క దానిని చూచింది. తన యజమాని ప్రాణాన్ని రక్షించడం కోసం అవన్నీ చేసింది. పాపం, అది మూగ జంతువు. రాబోయే అపాయాన్ని గురించి యజమానికి తెలిపే మార్గం వేరేది తెలియలేదు. యజమానిని నివారించలేక తనే ముందు నీటిలో ప్రవేశించింది. వెంటనే మొసలి ఆ కుక్కను పట్టుకున్నది.

**అనేస్తీసియా (మత్తుమందు) లేకనే ఆపరేషన్ :-**

అనేస్తీసియా తీసుకుని ఆపరేషన్ జరుగుతున్నప్పుడు ప్రజ్ఞ లేకుండా ఉండటం స్వామీజీకి ఇష్టం లేదు. ఓం, ఓం, అని కొన్నిసార్లు ఉచ్చరించారు. తరువాత డాక్టర్ల ఆపరేషన్ మొదలుపెట్టమన్నారు. ప్రజ్ఞలోనే యుండి ఆపరేషన్ చేయించుకున్నారు.

డాక్టర్లు ఎడమకాలు చీల్చి, రంపముతో ఎముకను కోసి '8' అంగుళముల ముక్కను తీసేసారు. ఆపరేషన్ ధియేటర్‌కు చేరువగా యున్న గదిలో జ్ఞానేశ్వరి మాతాజీయు, వారి అక్క శాంత మాతాజీయు ఉన్నారు. ఎముకను కోసే శబ్దము వారికి వినిపించింది. తరువాత ఎడమ ప్రక్కన బొడ్డు వరకు కట్టు కట్టి, స్వామీజీని వారి గదికి తీసుకెళ్ళి పడుకోబెట్టారు. ఆ తరువాత నిర్మలకు ఆపరేషన్ చేసి, ఆ ఎముక ముక్కను ఆమె కాలులో అమర్చారు. ఆపరేషన్ ముగిసింది.

ఒక ముల్లు గుచ్చుకున్నా 'ఆ' అంటాము. అలాంటప్పుడు కత్తితో దేహమును చీల్చి ఎముకను కోస్తున్నప్పుడు నొప్పి లేక ఉండటము ఎలా? కొందరు మహాత్ముల జీవిత చరిత్రలలో అట్టి సంఘటనలు ఉన్నాయి. "తన శరీరము నుండి వేరు పడి, శరీరము నుండి ఎడముగ ఉండి, శరీరమునకు సాక్షీభూతుడుగ ఉండుట జ్ఞానికి సాధ్యమగును (మౌఘ.అ. 49). అంతే గాదు. శరీరములో ఉన్నప్పుడే తమ ఇచ్ఛ మేరకు శరీరము యొక్క ఒక భాగము నుండి వేరుపడగలరు. శరీరము స్వతః జడమగుటచే ప్రజ్ఞ సంబంధము లేనిదే శరీరమునకే బాధయూ ఉండదు. మృత శరీరమును కాల్చేసినా ఏ కష్టమే లేదు గదా! అలాగే తాత్కాలికముగా మనస్సును ఒక శరీర భాగము నుండి వెనక్కు లాగేసినప్పుడు ఏ కష్టము యుండదు. రామకృష్ణ పరమహంసల శిష్యులు స్వామీ తురీయానంద ఒకప్పుడు అనేస్తీసియా లేకనే ఆపరేషన్ చేయించుకున్నారు. తన మనస్సును ఆపరేషన్ జరిగే భాగము నుండి వెనక్కి లాగి ఉంచు కున్నారు. ఆపరేషన్ జరిగేచోట (అనేస్తీసియా లేక) శరీర ప్రజ్ఞ ఉన్నప్పుడు ఎంత నొప్పి ఉండును, అనే తలంపు వచ్చినది. కుతూహలముతో మనస్సు మీద ఉన్న తన పట్టును సడలించి ఆపరేషన్ జరుగుతున్న భాగానికి వెళ్ళనిచ్చారు. మనస్సు ఆ చోటుతో సంబంధము పెట్టీ పెట్టుకోగానే సుర్రుమని నొప్పి మొదలయ్యింది. వెంటనే మనస్సును మళ్ళీ వెనక్కు లాగి ఉంచుకున్నారు.

**తనకు ఎంత కష్టమైనా ! :-**

ఆపరేషన్ తరువాత రెండు రోజులు రక్తం అధికముగా కారుతూ ఉంది. ఏమి చేసినా అది ఆగలేదు. కట్టులో వాడిన దూది, ప్లాస్టరూ, మంచము మీద పరిచిన దుప్పటి అన్నీ రక్తముతో తడిచి ముద్దయ్యాయి. ఇది నర్సులకూ, డాక్టర్లకూ చింత కలిగించింది. స్వామీజీ తప్ప మిగిలినవారందరూ ఆదుర్దాగా యున్నారు. రెండు, మూడు రోజుల తరువాత కారడం నెమ్మదిగా తగ్గసాగింది. సుమారు ఆరు నెలల పాటు కట్టుతో కైలాసగిరిపై స్వామీజీ ఉన్నారు. ఈ ఆపరేషన్ వలన స్వామీజీ యొక్క ఎడమకాలు, కుడి కాలు కన్నా పొట్టి అయ్యింది. అప్పట్నుంచి వారు కుంటిగా నడువనారంభించారు. జీవితాంతం అలాగే నడిచారు.

జగత్తులో అన్నిరకాల జీవులు ఉన్నారు. తమకు ఏ లాభము లేకపోయినా, ఇతరులకు దుఃఖం కలిగించే స్వభావం గలవారు కొందరు, వారు అధమాధములు. మరికొందరు స్వలాభం లేదా స్వ సుఖం కోసం ఇతరులకు ఎంత దుఃఖమైనా ఇచ్చుటకు లేదా చంపుటకైనా వెనుకాడరు. తమ అవసరములు, కోరికలు, ఇవే వారి ధ్యేయములు. వారి దృష్టిలో ఇతరులు తమ సుఖసాధనములే. వేరొకరకం వారు ధర్మానికి విరోధం లేకుండా అర్థం ఆర్జించి సుఖాలు అనుభవిస్తారు. పర పీడనం చేయరు. ఈ ముగ్గురూ స్వార్ధపరులు. వారి కార్యాలను చిన్న అహం ప్రేరేపిస్తుంది.

కాని, కర్మయోగులు లేదా సిద్ధ పురుషులు తమకు ఏ లాభము లేకనే ఇతరులకు



సేవ చేస్తారు. ఇతరుల కష్టాలను నివారిస్తారు. వారికి సుఖసౌకర్యాలు సమకూరుస్తారు. వారిలో కొందరు తాము కష్టాలకు గురియైనా పట్టించుకోకుండా, ఇతరులకు మేలు చేస్తారు. ఓంకారస్వామీజీ చేసిన ఈ ఉపకారమట్టిది.

**ఇంకా ఎన్నో ఎముకలు ఉన్నాయి నా దేహములో :-**

ఓంకార స్వామీజీ యొక్క భక్తులు విస్తుబోయారు. స్వామీజీని అభినందించారు. కొనియాడారు. దానికి స్పందిస్తూ స్వామి ఇలా చెప్పారు. "అది ఆ ఎముక యొక్క అదృష్టము. నా శరీరములో ఉన్న ఇతర ఎముకలు కూడా ఆ ఎముకలాగానే భగవంతుని బిడ్డలకు తమను అర్పించుకొనుటకు ఆతృతగా ఉన్నాయి".

ఎంత ఉదాత్త భావము ! ఎంత ఉదార స్వభావము !

మహా భారతములో శిబి చక్రవర్తి కథ గలదు. ఒకప్పుడు అగ్ని దేవుడు పావురము రూపము దాల్చాడు. ఇంద్రుడు రాబందు అయినాడు. తనను పట్టి తినుటకు తరుముతున్న గ్రద్ధ నుండి తప్పించుకుని ఆ పావురము శిబి చక్రవర్తి శరణు జొచ్చింది. "విధాత నాకు ప్రసాదించిన ఎర ఇది. దానికి ఆశ్రయమిచ్చి నాకు ఆకలి బాధ కలిగించవద్దు అన్నది రాబందు. నన్ను శరణు పొందిన ఆ పావురమును కాపాడుట నా ధర్మము. నీకు, ఆ పావురము బరువుకు సమంగా మాంస ఖండాలు ఇస్తానన్నాడు రాజు. అయితే నీ శరీరము నుండి కోసి ఇస్తే, దీనికి బదులుగా స్వీకరిస్తానన్నది రాబందు. సరేయని ఆ పావురమును ఒక తరాజు సిబ్బిలో యుంచి తన శరీరము ఛేదించి ఒక ముక్క పెట్టాడు రాజు. అది చాల లేదు. ఇంకొంచెం కోసి పెట్టాడు. అప్పుడూ చాలక ఇంకొంచెం అలా ఎంత పెట్టినా సరిపోక చివరకు రాజు తనే ఆ సిబ్బిలో కూర్చున్నాడు. అప్పుడది సరితూగింది. వెంటనే పావురమూ, రాబందూ అదృశ్యమయ్యాయి. అగ్ని దేవుడూ, ఇంద్రుడూ దర్శనమిచ్చారు. రాజును ఆభినందించి, ఆశీర్వదించిరి. రాజు ఒడలు మునుపటిలాగా అయ్యింది.

ఇంకో కథ. ఇప్పటి తమిళనాడులో ఒక భాగాన్ని సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం "కుమణుడు" అనే రాజు ఏలాడు. వాడు దాన వీరుడు. కవులను ఆదరించేవాడు. కుమణుని తమ్ముడు రాజ్యాన్ని అపహరించాడు. కుమణుడు వనానికి ఏగి నివసిస్తున్నాడు. కుమణుని నుండి దానం కోరి వచ్చిన ఒక కవి, ఇది తెలిసి అరణ్యమునకు వెళ్ళి అక్కడ కుమణుని కలిసారు. కుమణుడు తన కత్తిని కవికి ఇచ్చి "నా తలకాయను నరికి తనకు ఇచ్చేవారికి, వేయి బంగారు నాణెములు ఇస్తానని నా తమ్ముడు చాటియున్నాడు. అలాగే చేయండి. మీకు పెక్కు బంగారము లభించును. మీకు ఇచ్చుటకు నావద్ద వేరే ధనమేమీ లేదు" అన్నాడు. ఇతరుల కోసం తననే బలి ఇచ్చుటకైనా సిద్ధమయ్యేవారు కూడా ఉన్నారు ఈ పృధ్విలో.

**సర్వాత్మ భావము :-**

దృష్టి కోణము మారితే దృశ్యము మారును. ఒకే వస్తువును నలుదిక్కుల నుండి చూస్తే అది ఒకేలాగ కనబడదు. ఆకాశములో ఎగురుతున్న పక్షికి భూమిలో ఉన్నవి నేలమీద ఉన్న వారికిలాగ కనబడవు. అరుదైన కొందఱు అనుభవజ్ఞానులు తప్ప ఇతరులు తమను దేహముగానే తలుస్తారు. వారి ప్రజ్ఞ ఒక శరీరమునకే పరిమితమైనది. ఈ శరీరమే నేను. ఈ శరీరము కానిది ఇతరము, అన్నదే వారి జ్ఞానము, అనుభూతి. కాని శాస్త్రము "ఉన్నది ఒక్కటేయని తెలుపుతుంది. అది "మనమే", "మన ఆత్మయే". "అదియే బ్రహ్మము".

**"అథాతోఽహోంకారా దేశ ఏవ! అహమమ అథస్తాత్,**
**అహం ఉపరిష్టాత్, అహం పశ్చాత్, అహం పురస్తాత్,**
**అహో దక్షిణాత్, అహం ఉత్తరత్, అహం ఏవ ఇదం సర్వం ఇతి" !** *(చా.ఉ. 7/25/1)*

**"అథాతో ఆత్మో దేశ ఏవ ! ఆత్మైవ అథస్తాక, ఆత్మా ఉపరిష్టాత్**
**ఆత్మా పశ్చాత్, ఆత్మా పురస్తాత్, ఆత్మా దక్షిణతః, ఆత్మా ఉత్తరత్,**
**ఆత్మైవ ఇదం సర్వం ఇతి" !** *(చా.ఉ. 7/25/2)*

**"బ్రహ్మైవేదం అమృతం పురస్తాత్, బ్రహ్మపశ్చాత్,**
**బ్రహ్మ దక్షిణతోశ్చ, ఉత్తరేణ, అథశ్చ, ఊర్ధ్వంచ**
**ప్రసృతం ! బ్రహ్మై వేదం విశ్వమిదం వరష్ఠం" !** *(ము.ఉ. 2-2-11)*

**"నేనే ! ఆత్మయే ! బ్రహ్మయే. క్రింద, పైన, వెనుక, ముందు**
**కుడి ప్రక్కన, ఎడమ ప్రక్కన, నేనే / ఆత్మయే /**
**బ్రహ్మమే ఇవన్నియు.** *(చా.ఉ. 7/25/1,2), (ము.ఉ. 2-2-11)*

అనుభవ పూర్వకముగా ఆత్మను తెలుసుకున్నవారు అంతటా, అన్నిటిలోను, ఆత్మనే చూస్తారు. అన్నిటిని ఆత్మలో చూస్తారు.

**"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ।**
**ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమ దర్శనః ॥** *(భగీ. 6-29)*

కనుక వారి ఆలోచనయు, ప్రవర్తనయు, వారి అనుభూతికి తగినట్లు ఉండును. అది అజ్ఞానగ్రస్తులైన మామూలు మనిషి ప్రవర్తనకు భిన్నంగా యున్నప్పుడు మనము విస్తుబోతాము.



# ఆదర్శ భారతీయ మహిళ - సీత

రామాయణం భారతీయుల ప్రాచీనేతిహాసం, గొప్ప ఇతిహాసం. సీతారాములు భారతీయులకు ఆదర్శప్రాయులు. పిల్లలందరూ, ముఖ్యంగా బాలికలు సీతను ఆరాధిస్తారు. పవిత్రురాలు, భక్తురాలు, సర్వంసహ ఐన సీతను పోలివుండటం కంటె భారతీయ మహిళ కోరదగ్గ ఉన్నతి మరొకటి లేదు. ఈ పాత్రను పరిశీలించినప్పుడు, పాశ్చాత్యుల ఆదర్శం కంటె భారతీయుల ఆదర్శం ఎలా వేరైనదో మీకు స్పష్టమౌతుంది. జాతికంతకూ సహనానికి సీత ఆదర్శమైవుంది. "చేతల్లో శక్తి చూపించండి" అంటారు పాశ్చాత్యులు. "సహనంలో మీ శక్తిని చూపించండి" అంటారు భారతీయులు. ఒక వ్యక్తి ఎంత సంపద గడించవచ్చో అనే సమస్యను పరిష్కరించినవారు పాశ్చాత్యులు. ఒక వ్యక్తి సంపదను ఎంతగా త్యాగం చెయ్యగలడో అనే సమస్యను పరిష్కరించినవారు భారతీయులు. చూశారా, రెండు పరమావధులు. ఆదర్శ భారతీయతకు సీత ఉత్తమోదాహరణ. సీత అనే స్త్రీ నిజంగా ఒకప్పుడుండేదా, ఆమె కథ నిజమా, కాదా అనే ప్రశ్నల జోలిమనకొద్దు. సీత అనే ఆదర్శం వుందని మనం ఎరుగుదుం. సీతాదర్శనం మాదిరి యావద్దేశవ్యాప్తమై జాతీయ జీవనంలోకి అంత గాఢంగా చొచ్చుకొనిపోయి భారతీయుల ప్రతిరక్తకణంలోను కలిసిపోయిన పౌరాణికగాథ మరొకటి లేదు. మంచికి గాని, పవిత్రతకు గాని, పాతివ్రత్యానికి గాని, భారతీయ మహిళా ధర్మానికి గాని సీత పెట్టింది పేరు. పురోహితుడు ఒక స్త్రీని ఆశీర్వదించేటప్పుడు సీతవలె వుండమనే ఆశీర్వదిస్తాడు. ఒక శిశువును దీవించేటప్పుడు సైతం అతడు సీతలా వుండమనే అంటాడు. వారంతా సీత పిల్లలు. సీతలుగా అవటానికి ప్రయత్నిస్తున్నారు. సీతా ఎలాంటిదంటే క్షమాశీల, సర్వంసహ, సదా విశ్వాసపూర్ణ, సదా పరమసాధ్వి. దుర్భర కష్టాలు అనుభవించే సమయంలో కూడా ఆమె నోటివెంట రాముణ్ణి గురించి ఒక్క కటువైన మాట కూడా వెలువడలేదు. అంతా తన విధిగా భావించి, తన పాలును నిర్వర్తించింది. ఆమెను అరణ్యంలో వదలివెయ్యటం ఎంత ఘోర న్యాయమో ఆలోచించండి. కాని ఆమెలో ఏమాత్రం పరుషత లేదు. అదీ భారతీయాదర్శమే. ప్రాచీనుడైన బుద్ధుడు యిలా అన్నాడు: "ఎవరైనా నిన్ను హింసిస్తే, ప్రతి హింసకు నువ్వు ప్రయత్నిస్తే తొలిహింసకి అది ప్రతిక్రియ కాదు. లోకంలోని దౌర్జన్యాలతోపాటు నీ చేష్ట యింకో దౌర్జన్యమవుతుంది." సీతా సహజ సిద్ధంగానే భారతీయ ధర్మం గలది: అపకారానికి ప్రత్యపకారం ఎన్నటికీ తలపదు.

లోకంలో యిప్పటికున్న వాఙ్మయాన్ని అంతటినీ, యికముందు ఏర్పడబోయే వాఙ్మయాన్ని అంతటినీ గాలించినా మీకు సీతకు సాటి మహిళ కానరాదు. సీత అద్వితీయురాలు.

అలాటి శీలం ఒక్కసారిగా సీతగా మూర్తీభవించింది. నాటికీ నేటికీ ఆమె. రాముడిలాంటి పురుషులు పలువురు వుండవచ్చునేమోగాని సీతవంటి మహిళ లేనేలేదు. కల్తీ లేని భారతీయ మహిళకు ఆమె సరైన లక్ష్యం. ఉత్తమ భారతీయ మహిళా దర్శాలన్నీ ఆ సీతాదేవి జీవిత చరిత్ర నుండే ఏర్పడ్డాయి. వేలకొద్ది సంవత్సరాల నుండి యిప్పటివరకు యీ ఆర్యావర్తమంతటా పురుషులచేత మహిళల చేత శిశువులచేత ఆమె ఆరాధించబడుతోంది. పవిత్రతకన్న పవిత్రురాలు, క్షమానిధీ శ్రమసహా మహోజ్జ్వలురాలు ఐన యీ సీత యిలాగే ఎల్లప్పుడు వుంటుంది. విసుగు గొణుగులేక అన్ని యిక్కట్లూ అనుభవించినదీ, అవిచ్ఛిన్న పాతివ్రత్య పవిత్రతలుగల సాధ్వీ, మానవులకూ దేవతలకూ సైతం ఆదర్శభూతురాలూ, మన దేశ దేవతా మహానుభావురాలూ ఐన సీతా శాశ్వతంగా వుండాలి.

మనలో అందరం సీతను చక్కగా ఎరుగుదుం. కాబట్టి ఆమెను వర్ణించటం అనావశ్యం. మా పురాణాలన్నీ మాయమైతే అవనీ, మా వేదాలు సైతం పోతే గానీగాక, మా సంస్కృత భాష అంతరించినా పునరావృత్తి లేక అంతరించనీ. ఐదుగురు భారతీయులైనా జీవించివున్నా, వారు అతి నీచ గ్రామ్యవాక్కు గలవారైనప్పటికీ వారు సీతాచరిత్రను అనుసంధిస్తూనే వుంటారు. నా మాటలను మెలకువతో గుర్తించండి. మా జాతి ఆయువుపట్లలోకి చొచ్చుకొంది సీత. భారతీయుల్లో ప్రతి పురుషుని ప్రతి స్త్రీ రక్తంలో సీత వుంది. మేమంతా సీత బిడ్డలం. స్త్రీలను నవ్య పద్ధతులకు తెచ్చే ప్రయత్నంలో వారు ఆ సీతాదర్శనానికి విడిచిపోవలసివస్తే, ఆ ప్రయత్నం వెంటనే భంగపడుతుందని అనటం మనం ప్రతిరోజు చూస్తున్నాం. భారతీయ మహిళలు పెంపొందటానికి, శ్రేయస్సు గాంచటానికి సీతామార్గాన్ని ఒక్కదాన్నే అనుసరించాలి, వేరే మార్గం లేదు.

# దైవ సాయుజ్యం

1. **ఆశ్రమ శ్రేయోభిలాషి గొల్లప్రోలు వాస్తవ్యులు శ్రీ మలిశెట్టి వెంకట రవికుమార్ గారి ధర్మపత్ని శ్రీమతి సత్యరాణి గారు ది. 16-2-2017న పరమపదించిరి. వీరి ఆత్మ శాంతికై ఆశ్రమ వాసులు ప్రార్థనలు చేసిరి.**

2. **ఆశ్రమ మాజీ కోశాధికారి శ్రీ రొంగల సూర్యనారాయణ గారి భార్య శ్రీమతి భారతి గారు ది. 15-3-2017న స్వర్గస్తులైనారు. వీరు ఆశ్రమానికి నిష్కామముగా చాలా సంవత్సరములు సేవ చేసిరి. వీరు భౌతికముగా లేకపోవుట ఆశ్రమానికి తీరని లోటు. వీరి కుటుంబ సభ్యులకు పూజ్య ఓంకార్ స్వామి ఆధ్యాత్మిక, మానసిక శక్తిని ప్రసాదించు గాక. !**

* * *



# ఆరోగ్యము మహాభాగ్యము

## (ప్రసేనజిత్తు కోసల యొక్క కథ)

**- బుద్ధ ఘోష్**

ప్రసేనజిత్త కోసలయను రాజు ప్రతిరోజు కుంచెడు బియ్యపు అన్నము తిని దానికి కావలసిన పదార్థము తినుచుండెను. ఒకరోజునతడు బుద్ధుని వద్దకు భోజనానంతరము వెళ్ళెను. అచ్చట కూర్చొని కునికిపాట్లు పడుచుండెను. బుద్ధుడతనిని చూచి "మహారాజా! భోజనానంతరము కొంత విశ్రమించిన పిదప ఇచ్చటకు రావలసినది" అనెను. అటు తర్వాత ఆయనకొక కథ చెప్పి వినిపించెను. ప్రసేనజిత్తునికి భోజనమునకు కూర్చొనుడప్పుడల్లా ఆ కథ జ్ఞాపకమునకొచ్చుచుండెను. అందువలన క్రమేణ ఆహారము తగ్గించెను. అందువలన అతనికి చురుకుతనము, బలము చేకూరెను. ఒకరోజు బుద్ధుని వద్దకు వచ్చి నమస్కరించి "స్వామీ! ఇప్పుడు నా శరీరము సుఖముగానున్నది. నా కుమారునికి 'వజిరా' అనే పేరుగల పిల్లతో వివాహము జేసితిని. అందువలన ప్రశాంతముగా నున్నది. 'కాలీలుడనెడి' కుశీరాజు యొక్క మణి వుంగరము పోయి మరల దొరికినది. అందువలన కూడా నాకు సుఖముగా నున్నది. ఇప్పుడు నేను శ్రవణులకందరికీ విశ్వాసముతో సేవలు చేయుట కొఱకు నొక కులకన్యను తెచ్చితిని. ఇది నాకు సంతోష సుఖమునిచ్చుచున్నదని చెప్పెను. ఇవన్నియు విన్న బుద్ధ భగవానుడు మహారాజా ! ఆరోగ్యము మహాభాగ్యము. సంతోషమునకు సమానమైన ధనము, విశ్వాసమునకు సమానమైన జ్ఞాతి, నిర్వాణమునకు సరితూగు సుఖము మరేదీ లేదు అని ఈ గాథను చెప్పెను.

గా॥ ఆరోగ్యపరమా లాభా సంతట్ఠే పరమందనం ।
విస్సాపరమా జ్ఞాతి నిబ్బానం పరమం సుఖం ॥

తా॥ ఆరోగ్యము మహాభాగ్యము, సంతోషము పరమధనము, విశ్వాసము అన్నింటికన్నా దగ్గరి బంధువు, నిర్వాణము అన్నింటిని మించిన సుఖము.

# మౌనపు ఘడియలు
## (భగవత్ సాన్నిధ్యము)

**- స్వామి హరిహరానంద భారతి**

ఆత్మభావము, ఆత్మ జ్ఞానమనునది యద్భుతమైన పదము. మౌనములో ధ్యానించు వారికి భగవత్ సాన్నిధ్యము ఇప్పుడే కలుగును.

సాన్నిధ్యము : సన్నిధి ఎవరి సన్నిధి !
గురువు సన్నిధి, భగవత్ సన్నిధి,
గురువునకు దగ్గరగా వున్నచో గురుసన్నిధి,
భగవంతునకు దగ్గరగా వున్నచో భగవత్ సన్నిధి !

మరి! గంగానదిలో అనేకమైన రాళ్లు, గులకరాళ్లు, పెద్ద, పెద్ద బండరాళ్లు వుండును. అవి సాధారణమైన బరువు కల్గినవి కావు. ఎంతో బరువైన రాళ్లు వుండును. మరి! ఆ గంగా జలం ఒకే ఒక్క జల బిందువు సేవించగలవా? తీసుకుంటే మోక్షమే! తమరు ఎక్కడి, ఎక్కడి నుంచో గంగా నది పరివాహక ప్రాంతం, గంగోత్రి, యమునోత్రి, కేధార్‌నాధ్, కాశీ, త్రివేణి సంగమం అయిన ప్రయాగ వెళ్లి మునిగి తేనే ఎంతో పుణ్యం ఆర్జించుచున్నారు! మరి నిత్యం రాత్రి, పగలూ, గంగలోనే ఉన్న రాళ్లకు ఎందుకు రాదు మోక్షం !

గంగలోనే వున్నవి కాని ఒక్క గుటక నీరు లోనికి తీసుకొనలేవు – గంగ తత్వాన్ని లోనికి తీసుకొనలేవు.

అలాగే – గురు సన్నిధిలో వుంటారు ఎంతోమంది, కొన్ని వందల మంది వుండవచ్చు. గురుతత్త్వాన్ని నీ లోనికి తీసుకోవాలి. నీ స్వరూప తత్త్వాన్ని లోనికి తీసుకోవాలి.

**గీతలో :**

ప్రజహాతి యదా కామాన్
సర్వాన్ పార్ధ మనోగతాన్ !
ఆత్మన్యే వాత్మనా తుష్ట:
స్థిత ప్రజ్ఞస్త దోచ్యతే.

ఎప్పుడు అయితే ఎవరి మనస్సులో ఉన్న సమస్త కోరికలు పూర్తిగా తొలగిపోయినవో అప్పుడు శుద్ధమైన ఆత్మయగును. గంగలో రాయి నీరు స్వీకరించలేదు ! అలాగే శుద్ధమైన మనస్సు బాహ్య చింతన చేయలేదు, విషయ లంపటంపై విరక్తి చెంది సత్ స్వరూపమే అయి వుండును !



అప్పుడు శుద్ధమైన ఆత్మయగును

ఆ స్థితిలో ఆత్మకంటే భిన్నమైన వస్తువు గోచరించనందున తనలో తానే అఖండా నందము ననుభవించును.

ఆత్మ సాన్నిధ్యములోనే సదా వుండును ! భగవత్ సాన్నిధ్యములోనే సదా వుండును!

అంతే కాదు ! మౌనము చాలా ఉత్క్రుష్టమైనది. మౌనము అనగా వాక్కును నిరోధించి మనస్సుతో మాటలను మననం చేస్తూ వుండటం కాదు. నిజమైన మౌనం అంటే మనం మాట్లాడకుండా ఉన్నప్పుడు మన మనస్సు కూడా పూర్తి మౌనంగానే వుండాలి.

అమూల్యమైన "ప్రాణశక్తి" కొందరిలో ఎక్కువగానూ, మరికొందరిలో తక్కువగానూ వుంటుంది. అనంతంగా ఎవ్వరిలోనూ వుండదు. ఈ ప్రాణశక్తి నుండి కూడా పూర్తి ఫలితాన్ని పొందాలంటే ఎంతో సమయము కావాలి.

దీనికి మొదటి మెట్టుగా "వాక్"
సంయమమును పాటించాలి.

**గీతలో :**

నైవ కించిత్ కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ।
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ ఉన్మిషన్ నిమిషన్నపి ।
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్ । ***(భ.గీ. 5-8,9)***

తత్త్వజ్ఞుడైన యోగి చూచుచూ,
వినుచూ, స్పృశించుచూ, అఘ్రాణించుచు, భుజించుచు, నడుచుచూ,
నిద్రించుచూ, శ్వాసక్రియలను నడుపుచూ, భాషించుచూ, త్యజించుచు, గ్రహించుచు
కన్నులను తెరచుచూ, మూయుచూ ఉన్నను, తానేమి చేయుట లేదూ,
తాను కేవలం, సాక్షి స్వరూపుడనూ మౌన స్వరూపుడను
అని తన స్వరూప నిష్ఠ చేయాలి,
సదా సర్వ అవస్థల యందు తన స్వరూపంలో
మౌనంగా వుండుట, శాంతంగా వుండుటయే
సాక్షి భావన అగును.

స్వామి ఓంకార్‌జీ సాక్షి భావన గూర్చి ఇలా తెలియచేశారు !

చిII జ్ఞానేశ్వరి ప్రతి సంవత్సరము ఏదో యొక కానుక నా జన్మదిన జ్ఞాపకముగా, నా నిత్య అవసరమునకు ఉపయోగపడు వస్తువు అర్పించ ప్రయత్నించుచుండును.

ఒక రోజు – నన్ను సమీపించి "స్వామీజీ" మీకు ఏమి కావలసియునని ధైర్యము చేసి అడిగెను !

అప్పుడు నాకేమి కావలయునో ఆలోచించసాగితిని. నా గది అంతయు పరీక్షించి చూడగా నాకు అవసరమైనవన్నియును ఉన్నట్లే కనిపించెను.

ఏమియు కొరతయై యండలేదు. అయినను కండ్లు మూసికొని నాకేమి కావలయు నని దీర్ఘముగా ఆలోచించితిని. నా దినచర్యలో వాడు వస్తువులవసరము లేదు, మరి నాకు యేమి కావలెను? దైవము కావలెనని తోచెను అందునా దైవము యిప్పుడు నా నేత్రములతో చూచుచున్నా, మనస్సులో ఆలోచించుచుండ, ఉచ్ఛ్వాస నిశ్వాసములలో ఆడుచుండ మరి యొక దైవము కావలెననుట అజ్ఞానమే కదా !

ప్రశ్న : మీకేమి కావలెను ?

జవాబు : నాకేమియు వలదు, అప్పుడు నాకేమి కావలెనో నాకే తెలియని పరిపూర్ణ స్థితిలో నుంటిని, అట్టి మహత్తరమైన పరిపూర్ణ స్థితిని పొందిన విజ్ఞులు సంకల్ప శూన్యులై నిశ్శబ్దములో లీనమై పోవుదురట. ఎంత ఆనందమైన వార్త ! నాకు కావలసిన పరిపూర్ణమైన భగవత్ సాన్నిధ్యమును పొందితిని.

చిII జ్ఞానేశ్వరిని భగవంతుడు క్షేమముగా, ఆయురారోగ్యములనిచ్చి శాంతితో బ్రోచు గాక ! అని ప్రార్థించితిని.

హరిః ! ఓం శాంతి




## FORM - IV
(SEE RULE 8)

| | | |
|---|---|---|
| 1. | Place of Publication | : Sri Shanti Ashram, Via Sankhavaram Thotapalli, E.G. Dist. - 533 466. |
| 2. | Periodicity of the Publication | : Monthly |
| 3. | Printers Name | : Tirumala PUblications |
| | Whether citizen of India | : Yes |
| | (if foreigner, State the Country of Origin Address) | : Tirumala Publications Kakinada - 533 001, E.G. Dist. |
| 4. | Publishers Name | : Vinamrananda, Sri Shanti Ashram |
| | Whether citizen of India | : Yes |
| 5. | Editors Name | : SWAMINI VINAMRANANDA |
| | Address | : Sri Shanti Ashram, Via Sankhavaram, Totapalli, E.G. Dist. - 533 466 |
| 6. | Name and address of Individuals who own the paper and more than one percent of the total Capital | : The Board of Trustees and the Committee of Management of Sri Shanti Ashram (Regd) Sri Shanti Ashram Post, Via Sankhavaram, E.G.Dt., A.P.-533 466. |

I, Secretary, Sri Shanti Ashram hereby declare that the particulars given above are True to the best of my knowledge and belief.

**VINAMRANANDA**
PUBLISHER
Sri Shanti Ashram

# వసంత నవరాత్రులు

**శ్రీ శాంతి ఆశ్రమం - విశాఖపట్నం శాఖ**
**లాసన్స్ బే కాలనీ, పెదవాల్తేరు - 530 017.**
**ఫోన్ : 0891 - 2538689**

## కార్యక్రమములు

**ది. 29-3-2017 నుండి ది. 5-4-2017 వరకు**

**ది. 29-3-2017**

| | |
|---|---|
| ఉ॥ 7.30 గం॥లకు | శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత అష్టోత్తర శతనామార్చన |
| ఉ॥ 9.00 గం॥లకు | ఆధ్యాత్మ రామాయణం, పారాయణ (వ్యాస విరచితం) |

**ది. 2-4-2017 నుండి ది. 4-4-2017 వరకు**

| | |
|---|---|
| ఉ॥ 6.00 గం॥లకు | అఖండ హరేరామ నామ సంకీర్తన |

**ది. 4-4-2017**

| | |
|---|---|
| ఉ॥ 11.00 గం॥లకు | శ్రీ కోదండ రామానుజాచార్య బృందముచే సంకీర్తన |

**ది. 5-4-2017**

| | |
|---|---|
| ఉ॥ 10.00 గం॥లకు | శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము<br>శ్రీ కోదండ రామానుజాచార్యుల వారి<br>మారుతీ బృందము వారిచే. |
| మ॥ 12.00 గం॥లకు | అన్నదానము |

ఇట్లు
**శ్రీ శాంతి ఆశ్రమ యాజమాన్యం**



## శాశ్వత అన్నదాన పధకము

| | | |
|---|---|---|
| 1. | రూ. 15,000-00 | శ్రీ ఆలేటి వెంకటేశ్వర్లు గారు, విశాఖపట్నం<br>వీరి భార్య కీ॥శే॥ శ్రీమతి ఆలేటి సూర్యకాంతం గారి జ్ఞాపకార్థం |
| 2. | రూ. 10,000-00 | శ్రీమతి గుణ్ణం వరలక్ష్మి గారు, వెంటూరు<br>కీ॥శే॥ గుణ్ణం రాధాకృష్ణ చౌదరి గారి జ్ఞాపకార్థం |
| 3. | రూ. 10,000-00 | శ్రీ కలిదిండి నరసింహరాజు గారు, హైదరాబాద్<br>వీరి తండ్రి గారు కీ॥శే॥ కలిదిండి రాజన్ రాజు గారి జ్ఞాపకార్థం<br>మరియు తల్లి గారు శ్రీమతి కలిదిండి పర్వతవర్ధిని గార్ల పెండ్లిరోజు |
| 4. | రూ. 10,000-00 | శ్రీ ఎన్. ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు, న్యూ అల్లపూర్, వీరి కుమారుడు<br>చి॥ కార్తికేయ చంద్రశేఖరరెడ్డి గారి ఆయురారోగ్య భాగ్యములు కోరుతూ... |
| 5. | రూ. 5,000-00 | శ్రీ నేమాని సత్యవెంకట కిరణ్ కుమార్ గారు, మండపేట<br>వీరి కుమార్తె శ్రీమతి జిసిత్ చౌదరి గారి పుట్టినరోజు |
| 6. | రూ. 10,000-00 | శ్రీ జె.యస్.ఆర్.ఎ. శర్మ గారు, C/o. శ్రీ జె.ఎ. శాస్త్రి గారు, సికింద్రాబాద్<br>వీరి తల్లిగారు కీ॥శే॥ శ్రీమతి జొన్నలగడ్డ శ్యామల గారి జ్ఞాపకార్థం |
| 7. | రూ. 10,000-00 | శ్రీ జె.యస్.ఆర్.ఎ. శర్మ గారు, C/o. శ్రీ జె.ఎ. శాస్త్రి గారు, సికింద్రాబాద్<br>వీరి తండ్రి గారు కీ॥శే॥ శ్రీ జొన్నలగడ్డ రామస్వామి గారి జ్ఞాపకార్థం |
| 8. | రూ. 5,000-00 | శ్రీ కె. నారాయణ ప్రసాద్ రావు గారు, కాకినాడ.<br>కీ॥శే॥ శ్రీ పి.వి.ఎన్. అప్పారావు గారి జ్ఞాపకార్థము |
| 9. | రూ. 5,000-00 | శ్రీ డి.వి.వి. సత్యనారాయణ గారు, విశాఖపట్నం, వీరి తల్లిదండ్రులు<br>కీ॥శే॥ డి. సూరన్న గారు & కీ॥శే॥ చిట్టెమ్మ గార్ల జ్ఞాపకార్థము |
| 10. | రూ. 6,000-00 | Sri Hasu's Brother ; Mati<br>Tushar, H. Dabuwala Anantan Birthday |
| 11. | రూ. 5,000-00 | శ్రీ పి. వెంకటస్వామినాయుడు గారు, కాకినాడ<br>వీరి తండ్రిగారు కీ॥శే॥ పోలిశెట్టి ముకుందరావు గారి జ్ఞాపకార్థం |
| 12. | రూ. 5,000-00 | శ్రీ కొలమూరి సత్తిబాబు గారు, విశాఖపట్నం<br>వీరి మనుమడు చి॥ అక్షిత్ గోపాల్ (శ్రీ కోలా శ్రీను & శ్రీమతి మాధవి)<br>గార్ల కుమారుడు) పుట్టినరోజు సందర్భముగా |
| 13. | రూ. 10,000-00 | మాతృశ్రీ  లీలా సరస్వతి గారు, లలితా పీఠం, తాళ్ళూరు<br>వీరి తల్లి గారు కీ॥శే॥ శ్రీమతి యిందుకూరి సీతారాజ్యలక్ష్మి గారి జ్ఞాపకార్థం |
| 14. | రూ. 5,000-00 | శ్రీ పాలచర్ల జనార్ధనరావు గారు, C/o. శ్రీ రామకృష్ణా రైసు మిల్లు,<br>వేట్లపాలెం, వీరి తండ్రిగారు కీ॥శే॥ పాలచర్ల సత్యనారాయణ గారి జ్ఞాపకార్థము |
| 15. | రూ. 5,000-00 | శ్రీమతి కొమ్మోజు నారాయణమ్మ గారు, కాకినాడ<br>వీరి భర్త కీ॥శే॥ శ్రీ సత్యనారాయణ గారి ఆత్మశాంతి కోరుతూ... |
| 16. | రూ. 5,000-00 | శ్రీమతి కొమ్మోజు నారాయణమ్మ గారు, కాకినాడ<br>వీరి ఆయురారోగ్య భాగ్యములు కోరుతూ... |

17. రూ. 6,000-00 శ్రీ దిబ్బిడి సీతబ్బాయి గారు, శ్రీ శాంతి ఆశ్రమము (చేబ్రోలు)
వీరి ఆయురారోగ్య భాగ్యములు కోరుతూ...
18. రూ. 7,000-00 శ్రీ వి. చిట్టిబాబు గారు (గవర్నమెంటు కాలేజీలో లెక్చరర్) నర్సీపట్నం
వీరి పెండ్లిరోజు సందర్భముగా
19. రూ. 5,000-00 శ్రీమతి కొల్లు సరోజ గారు, చీడిగ (కాకినాడ రూరల్)
వీరి భర్త గారు కీ॥శే॥ కొల్లు చంద్రశేఖరరావు గారి జ్ఞాపకార్థము
20. రూ. 8,000-00 శ్రీమతి పిల్లి పుష్పగారు, W/o. కీ॥శే॥ పి. రాజుబాబు మాష్టారు
వీరి భర్తగారు కీ॥శే॥ పిల్లి రాజుబాబు గారి జ్ఞాపకార్థము

## పిల్లల సంక్షేమం (విద్యా ఖర్చులు)

1. రూ. 24,000-00 డా॥ భరతుల కృష్ణారామ్ గారు, న్యూఢిల్లీ.
2. రూ. 2,000-00 శ్రీ గౌడు వెంకటరావు గారు, శ్రీ శాంతి ఆశ్రమం.

## శాంతి ఆశ్రమము - శతాబ్ది ఉత్సవములు (పూజ్య స్వామీజి జన్మదినము)

1. రూ. 1,000-00 శ్రీ వై. పైడిరాజు గారు, విశాఖపట్నం
2. రూ. 1,000-00 శ్రీ పిన్నమరాజు సహదేవరాజు గారు, శ్రీమతి స్వరాజ్య లక్ష్మి గారు, విస్సాకోడూరు
3. రూ. 5,001-00 శ్రీ పి.యస్. బాబు గారు, హైస్కూలు, శ్రీ శాంతి ఆశ్రమం
4. రూ. 4,000-00 శ్రీమతి యోగేశ్వరి మాతాజీ గారు, పైకర (తమిళనాడు)
5. రూ. 6,000-00 శ్రీ ఎమ్.యస్. రామయ్య గారు, మొగ్గా సీతారామయ్య గారు, వైజాగ్
6. రూ. 2,000-00 శ్రీమతి వై.ఎన్. జ్యోతి గారు, గుంటూరు
7. రూ. 4,000-00 విశాఖపట్నం భక్తులు, వైజాగ్
8. రూ. 5,250-00 శ్రీమతి భువనేశ్వరి గారు, చెన్నై
9. రూ. 1,000-00 శ్రీ కుసుమంచి రామేశ్వరరావు గారు, తుని
10. రూ. 2,001-00 శ్రీమతి మోహిని గారు, కూనూర్ (తమిళనాడు)
11. రూ. 2,000-00 శ్రీ వై. రాధాకృష్ణ గారు, కాకినాడ.
12. రూ. 1,000-00 శ్రీ దౌలత్ అబ్బాస్ గారు, ముంబాయి.
13. రూ. 1,000-00 శ్రీ ఆర్. వీరబాబు గారు, వెంకట నగరం.
14. రూ. 1,000-00 శ్రీ చక్కా పార్వతి పరమేశ్వరావు, శ్రీమతి వెంకటరమణా మణి గార్లు, తుని
15. రూ. 16,150-00 శ్రీ & శ్రీమతి వివేకానంద గార్లు, సౌత్ ఆఫ్రికా
16. రూ. 11,116-00 శ్రీ పి.వి.యస్. శివకుమార్ గారు, హైస్కూల్, శాంతి ఆశ్రమం
17. రూ. 6,700-00 Mr. Amresh Bissoon, South Africa
18. రూ. 1,000-00 శ్రీ బి. నాగార్జున, శ్రీమతి పద్మ గార్లు, విశాఖపట్నం
19. రూ. 1,000-00 శ్రీమతి యర్రా ఛాయ గారు, రాజమండ్రి
20. రూ. 5,000-00 శ్రీ గాలి శ్రీనివాసరావుగారు, S/o. శ్రీమతి గాలి రుక్మిణి గారు, రాజమండ్రి
21. రూ. 1,000-00 శ్రీమతి మంతెన గుజిరి గారు, విశాఖపట్నం
22. రూ. 1,000-00 శ్రీ యేడిది శ్రీమన్నారాయణ గారు, కందికుప్ప



23. రూ. 1,00,000-00 శ్రీమతి & శ్రీ చింతలపాటి రామరాజు చారిటబుల్ ట్రస్ట్, రాజమండ్రి.
24. రూ. 1,000-00 శ్రీమతి వై. నిర్మల గారు, హైదరాబాద్, అఖండ జ్యోతి నిమిత్తం
25. రూ. 11,000-00 హెచ్.హెచ్. స్వామి పద్మనాభానంద గారు, ఋషికేష్, శివానంద ఆశ్రమం
26. రూ. 10,000-00 శ్రీమతి వై. సుభద్ర గారు, విశాఖపట్నం
27. రూ. 1,000-00 శ్రీమతి జి. సావిత్రి గారు, విశాఖపట్నం
28. రూ. 10,116-00 శ్రీ పి.వి. రెడ్డినాయుడు గారు, నాశిక్
29. రూ. 2,500-00 శ్రీ రామ్‌దేవ్ బాబా పతంజలి యోగా సభ్యులు, కాకినాడ.
30. రూ. 1,390-00 శ్రీ జి. నూకరాజు గారు, చింతలూరు
31. రూ. 1,000-00 శ్రీ యస్. సూర్య ప్రభాకరబాబు గారు, భీమవరం
32. రూ. 19,000-00 శ్రీమతి డా॥ బి. వసంత గారు, న్యూఢిల్లీ.
33. రూ. 1,000-00 శ్రీ కె. హరిబాబు గారు, పాత చీరాల.

## గోశాల నిర్మాణము

1. రూ. 5,000-00 యోగాకాన్షియస్‌నెస్ ట్రస్టు, విశాఖపట్నం
గురుదేవులు రాపర్తి రామారావు గారి జ్ఞాపకార్థము
2. రూ. 1,000-00 శ్రీమతి వి. రాజేశ్వరి గారు, విశాఖపట్నం
3. రూ. 2,000-00 శ్రీ రావి సత్యనారాయణ గారు, తెనాలి, వీరి తల్లిదండ్రులు
కీ॥శే॥ రామకృష్ణయ్య గారు & శ్రీమతి ఈశ్వరమ్మ గార్ల జ్ఞాపకార్థము
4. రూ. 10,121-00 మణి గారు, C/o. ఎమ్. మహాదేవన్ గారు, హైదరాబాద్
5. రూ. 2,050-00 మణి గారు, C/o. ఎమ్. మహాదేవన్ గారు, హైదరాబాద్
6. రూ. 6,140-00 స్వచ్ఛభారత్ యోగా మండలి వారు, కాకినాడ.
7. రూ. 1,001-00 శ్రీమతి ముదునూరి సత్యవతి గారు, వెలగదుర్రు
8. రూ. 2,500-00 శ్రీమతి డా॥ మల్లంపాటి సువర్చల గారు, తణుకు

## గో సంరక్షణ

1. రూ. 1,000-00 శ్రీ నల్లం సత్యనారాయణ గారు, కాకినాడ, వీరి కుమారుడు చి॥ నల్లం భాను
వెంకట నగేష్ & శ్రీమతి ఉషారాణి గార్ల పెండ్లిరోజు సందర్భముగా గో గ్రాసం నిమిత్తం
2. రూ. 1,000-00 శ్రీ నల్లం సత్యనారాయణ గారు, కాకినాడ, వీరి కుమార్తె చి॥ సౌ॥ అనిత &
శ్రీ శ్రీనివాస్ గార్ల పెండ్లిరోజు సందర్భముగా గో గ్రాసం నిమిత్తం.
3. రూ. 1,000-00 శ్రీ నల్లం సత్యనారాయణ గారు, కాకినాడ, వీరి మనుమడు చి॥ ప్రణవ్
నారాయణ గారి జన్మదినం సందర్భముగా గో గ్రాసం నిమిత్తం.
4. రూ. 2,000-00 శ్రీ మురాల సూర్యనారాయణ రాజారావు గారు, శ్రీమతి గెద్దం అరుణ కుమారి
గార్లు, కాకినాడ, గో గ్రాసం నిమిత్తం.
5. రూ. 1,000-00 శ్రీ సి.హెచ్. రామారావు గారు, శ్రీమతి నాగవేణి గార్లు, విశాఖపట్నం
6. రూ. 1,000-00 శ్రీ బి. సత్యనారాయణరావు గారు, వేపగుంట, విశాఖ.

॥ హరిః ఓం తత్సత్ ॥